౧౦౭ No.4479.

విడిపత్రిక 2 అణాలు.

ఆంధ్రపత్రిక

316457
Founder: K. NAGESWARA ROW. WEEKLY EDITION
vol 37. | ANDHRA PATRIKA MADRAS. MONDAY. 7-5-45. | No 35

'పోలిష్ సమస్య విషయమై ఇక మీతో మేము చర్చించం'

ప్రాగ్‌లో తిరుగుబాటు

మధ్య యూరప్‌లో ఇంకా 20 లక్షల నాజీసేన

లండన్, మే 5: యూరప్ ఖండ మధ్య ప్రాంతంలో బర్లిన్‌కు దక్షిణంగా ఇప్పటికీ 20,50,000 మంది జర్మన్ సైనికులు మిగిలి వున్నారని రాయిటర్ ప్రత్యేక విలేఖరి సీమూన్ మేన్స్ తెలియజేస్తున్నాడు. ఇవన్నీ దాదాపు 40 నాజీదళాలకు చెందిన భాగాలు.

గా ప్రవర్తిస్తున్నారని ప్రాగ్ రేడియో జర్మన్ సేనానికి హెచ్చరిక అందజేసింది.

"సహాయం కావాలి"

విమానాలు, టాంకులు పంపించి మిత్ర సేనలు తమకు త్వరలో సహాయపడటం అవసరమని ప్రాగ్ రేడియో రష్యన్ భాషలో కూడా విజ్ఞప్తి చేసింది. జర్మనులు ప్రాగ్‌పైకి తరలివస్తున్నారట. "సాయం పంపండి" అని ప్రాగ్ రేడియో అర్థించింది.

ప్రాగ్ తిరిగి ఏడేళ్లకు పిలవుగా చెక్ రాజధాని అయిందనీ...

ప్రాగ్ యుద్ధం

ప్రాగ్ నగరంలో చెక్ దేశభక్తులు అక్కడవున్న జర్మనులపై తిరుగుబాటు ప్రారంభించారు. దేశభక్తదళాల వారం వరకూ ఏకమై తిరగబడిందని లండన్‌లోని చెక్ ప్రభుత్వం రేడియో సందేశం సంగ్రహించింది.

మొలటోవ్‌కు బ్రిటిష్ అమెరికన్ విదేశాంగమంత్రుల సమాధానం

రాయబారానికై వెళ్లిన పోలిష్ ప్రజాస్వామ్య నాయకులను రష్యా అరెస్టుచేసిన ఫలితం

శాన్‌ఫ్రాన్సిస్కో, మే 5: పోలిష్‌సమస్యను గురించి సోవియెట్ రష్యాతో ఇక సంప్రతింపులు జరపవానికే బ్రిటిష్, అమెరికన్ ప్రభుత్వాలు నిరాకరిస్తున్నవని బ్రిటిష్ రాయబారవర్గం ప్రకటిస్తున్నది.

మాసంరోజులక్రితం అదృశ్యులైపోయిన 16 మంది పోలిష్ రాజకీయ నాయకులను రష్యన్ ప్రభుత్వం అరెస్టుచేసిందని సోవియెట్ విదేశాంగమంత్రి మోలటోవ్ తెలియజేయగానే, ఇకమీద పోలిష్ సమస్యనుగురించి శాన్‌ఫ్రాన్సిస్కో సభలో తాము రష్యాతో సంప్రదించవలసిన అవసరం లేదని ఆంథొనీ ఈడెన్, ఎడ్వర్డ్ స్టెటినియస్ ఉభయులూ స్పష్టపరిచారు.

మాస్కో ప్రకటన

సోవియెట్ న్యూస్ ఏజెన్సీ వార్తను మాస్కో రేడియో ఇలా ప్రకటించింది:

ఆస్ట్రియన్ మంత్రివర్గంలో మార్పులు

మికొలజిక్‌కు ప్రభుత్వంలో స్థానం?

బోర్నియా జనంనుంచి జర్మన్‌ల రక్షించుకోవలసిన బాధ్యత

కొత్తనియంత అడ్మిరల్ డొనిట్జ్ ప్రకటన

'పశ్చిమమున ఇంకా పోరాడుట కేవలం తెలివితక్కువే!'

నార్వేలో క్విస్లింగు ప్రకటన



సంయుక్త రాజ్యముల సభా న్యాయ విషయమై మొట్టమొదట చేపట్టిన సాన్నిధ్యంలో అధ్యక్షస్థానం అలంకరించిన రష్యా విదేశాంగమంత్రి మాలటోవ్ భారతదేశ అస్వతంత్ర ప్రతిపత్తి విషయమై ప్రసంగించి అందరిదృష్టిని ఆకర్షించినారు. పోలెండ్ విషయంలో మాత్రం పూర్తిగా దెబ్బతినిపోయినారు.

డంబార్టన్ ఓక్సుసూచనలు

సవరణల విషయంలో అగ్ర రాజ్యాలవారి ఆమోదము

శాన్‌ఫ్రాన్సిస్కో, మే 4: డంబార్టన్ ఓక్సు ఒప్పందమును సవరించుటకు నాయకులు...

దేశాల ధర్మకర్తృత్వం

శాన్‌ఫ్రాన్సిస్కో సభలో భారతసమస్యచర్చ?

విజయలక్ష్మి పండిట్ నివేదిక ఫలితం

తిరుపతి వేంకటరాయులు

ఈ ప్రకారం శత్రువుచు కొట్టి పాత్ర సనాథ జయించి. అక్కడ నుంచి సైన్య ... కూడా నిద్దవటమునకు పోయి ... సిద్దవటం సీమ ఆక్రమించెను. ... యల్లమరాజు తిమ్మలు తిరుమలరాజ ... కొంత సైన్యము వెంటతీసుకొని ... పోయి చెన్నూరిలో — కొండ్రాజు తిరుపతిరాజుగారి తిప్పన ... కొండ్రాజు వెంకటాద్రి రాజు కొట్టి ... సీమకట్టు కొలెను. అక్కడి నుంచి కామలాపురం ... బద్దెవోలి, యీ సీమలు ... కొట్టి సాధించిరి. ... యుద్ధంచే సమయమందు తిరుమలరాజయ్యగారు వీరస్వర్గము పొందిరి. ... కుమార అనంతరాజుగారి నాడు వారి ... ప్రతాపాన్ని గురించి ... పద్యములు.

"ఇంద్రదవంపిన ... విస్తతమాన
మానవా ...
రాజనిద్య ... భోగజీసాజ
అవధారు విన్నపం బలఘుచరిత
విరామట్లవంశంబు మేతిని వెలయంగ"

... దొమ్మమరాజుగారి ... అనంతరాజు ... శాలివాహన శకవరుషంబులు 1727 అను విశ్వావసు సంవత్సరమందు శివనజేశ్వరుని ఆలయము చుట్టూ వారాలి ప్రాకారము కట్టించి నట్టు వ్రాయించిన శిలాశాసనములో ... అయిన దొమ్మమరాజుగారిని ... వర్ణించిరి. అందులో సీస మాలిక ...

"నందేల కృష్ణమ సరసాన ధియదాన
దక్షదోర్దండ విచక్షణుండు.
అఖిల కర్ణాటసింహాసనాధీశ్వర
దక్షిణ శాహాభిదానధారి."

యిత్యాది విశేషములు చెప్పేవున్నవి. ... దేవచోళమహారాజులుగారు ... చిట్టివేలికి ... మైలపల్లె ... కొంచెలకు కట్టి మోటించి ... కట్టించి వుంచెను.

(లోకల్ రికార్డులు)



జపాన్ బాళపాళాలనుండి విముక్తిపొందిన ఫిలిప్పైన్ పిల్లలు, తిరిగి యథాప్రకారం చదువుకుంటూ ఉన్నారు.

ఆంధ్ర రాష్ట్రము స్వయంపోషకము కాదా?

[శ్రీ గుమ్మిడిదల వెంకటసుబ్బారావు]

ఆంధ్రరాష్ట్రము స్వయంపోషక మగునా? కాదా? యను ప్రశ్నను లోగడ శ్రీయుత టి. భుజంగరావు ప్రభృతులును, యిటీవల డాక్టర్ రాధాకుముద్ ముఖర్జీ గారును బయటపెట్టిరి.

ఈ ప్రశ్న న్యాయమైనది — ప్రతి ఆంధ్రరాష్ట్రాభిమానియు ... ఎదుర్కొనవలసినదే, అని నేను లోగడనే వ్రాసియుంటిని.

ముఖ్యముగ 1935 ఇండియా చట్టము ననుసరించి క్రొత్తగ ఏర్పడిన సింధు, ఒరిస్సా, వాయవ్య సరిహద్దు రాష్ట్రములు గత పదియేండ్లలో నష్టజాతకములు ... క్రొత్త రాష్ట్రము కావలెననుటకు పూర్వము ... (అచ్చటి వారి సమస్య, హిందూ ముస్లిమ్ పోరాటముల విషయము వేరు విషయములు.)

ఒరిస్సా సహజముగ చిన్నరాష్ట్రమైనను, సారవంతమైన ప్రదేశము — ఖనిజాది సంపద విశేషముగ కలిగిన ప్రాంతము. కాని ఆ రాష్ట్రనాయకులు తమ ప్రాంతమును అభివృద్ధికి దెచ్చుటకు పలయుపాయములను ... చేయుచున్నట్లు తోచదు. అందుచే ఒరిస్సా యింకను దరిద్ర ప్రాంతమును వీడకుండుటలో నాశ్చర్యము లేదు.

ఇక వాయవ్య సరిహద్దు పరగణాల విషయము ...

సింధు, ఒరిస్సాల విషయము

ఆంధ్రజిల్లాల జనాభర్చులు

ప్రభుత్వబాధ్యత

అంకెలలో విప్లవము

లోగడ అంచనాలు

5 కోట్లు నిల్వ!

... 1939-40 లో ... 1945-46 లో ... 41, 42 కోట్ల ... 1942 కి, 1945 కిని ... (1944-45) ... 10-12 కోట్ల ...

గ్రంథ పరిచయం

బెంగాల్ మెడికల్ రిలీఫ్ కో-ఆర్డినేషన్ కమిటీ వర్క్.

1944 ఫిబ్రవరి మొదలు డిసెంబరువరకు. కార్యాలయం: 93/1/A బౌబజారువీధి, కలకత్తా. పుటలు 40 ...

...

మౌలానా ఆజాద్
జనాబ్ జిన్నా
డాక్టర్ పట్టాభి
...

నాగమ్మ

... పల్లూరి సూర్యనారాయణ

మనిషి — కోతి

ఉయ్యాల

కావ్యములు చేసిన మోసం

... కొమ్మరాజు వేంకటలక్ష్మణరావు.

సంప్రదాయం

... —విశ్వనాథ సత్యనారాయణ.

అమ్మకము

పశ్చిమ గోదావరిజిల్లా ఏలూరు ...
జి. టి. ప్రసాదంగారు, బి. ఎం. ఎస్. ... బెజవాడ.

ఇటలీయుద్ధం ఆద్యంతాలు

1940 జూన్‌నుంచి 1945 మే వరకు

సాగిన సమరసమగ్ర సమీక్ష

మిత్రసేనలు 22 మాసాలుగా ఇటలీలో జరిపిన యుద్ధం మొన్న 2 వ తేదీ అక్కడి జర్మన్ బలగాలన్నీ లొంగిపోవడంతో విజయవంతంగా ముగిసింది.

ఈ యుద్ధం 1943 జూలై 10 వ ప్రారంభమైంది. 25 జర్మన్ దళాలు కేన్ద్రీకరించబడి ఉన్నప్పటికీ, 1,20,000 మంది, ఆసారస్థైన సాధనసంపత్తి మిత్రరాజ్యాలకు పట్టుబడిన తరువాత వే మరసుగా లొంగిపోవడంతో పూర్తయింది.

1940 జూన్‌లో ఇటలీ నియంత బెనిటోముసోలినీ, పడిపోతున్న ఫ్రాన్సుపై యుద్ధం ప్రకటించడంతో ఇటలీ యుద్ధరంగ మైంది. ఆ యుద్ధం ముసోలినీ నియంతృత్వాన్ని, అతని జీవితాన్ని కూడా బలిగొన్నది.

ఇంగ్లండ్ ను ఖాళీచేసిన విరామరహిత బ్రిటన్ జీవితంకోసం పోరాడుతున్న సమయంలో ఫాసిస్టు ఇటలీ ఆఫ్రికాలో ఆక్రమణ ప్రారంభించింది. ఫ్రాన్సు పతనం వల్ల ట్యునీసియాలో ప్రమాదం ఏమీ లేక పోయింది. కాగా లిబియానుంచి ఒక బలగం, అబిసీనియానుంచి ఒక బలగం ఈ ౹ బ్రెదిక్, సా య న్ మీ ట క్ చ క్ర బంధ వ్యూహం పన్నుకొని నడవ సాగించాయి. సంఖ్యలో తక్కువే అయినప్పటికీ బ్రిటిషు సేనలు ఆ బలగాలను ఒక్కొక్కదానినే హతంచేశాయి. మొట్టమొదట ఫాసిస్టుల వాలిపడ్డ ఇథియోపియాకు బ్రిటిషువారు విముక్తి కలిగించారు. రెడ్ సీ కోస్తాపై...

జనరల్ మార్క్ క్లార్క్ (అమెరికా), ఫీల్డ్‌మార్షల్ అలెగ్జాండర్ (బ్రిటన్)

...ముఖ్యరంగంలోని మిత్రసేనలు ఆల్ప్స్ పర్వత పాదాలవద్దకు పోతాయి. అక్కడినుంచి బ్రెన్నర్ కనుమకూ ఆస్ట్రియాకు ... మరి కొన్ని బోనులలో చిక్కుకు పోయినట్లు చిక్కుకు పోయాయి. జర్మన్ సైన్యాధికారులకూ సేనలకూ సంబంధం దూరమై పోయింది. ఆఖరి మిగిలిన జర్మన్లు మే 2-వ తేదీన పరుగా లొంగిపోయారు.

యుద్ధ ఫలితాలు



మరోమార్గంలేక, ఈ చైనావృద్ధుడు తన కొడుకును కావడిలోకూర్చో బెట్టుకొని శత్రుబారినుండి తప్పించుకు పోతున్నాడు.



అనాధలైన స్త్రీలు, పిల్లలు జపాన్ విమానదాడులకు ఈ విధంగా చైనాలో నిర్భయముగా బలి అవుతూ వున్నారు.

బెంగాలు కరువు కారణాలు

కేంద్ర,రాష్ట్రప్రభుత్వముల వింత నడవడి

['ఆంధ్రపత్రిక' న్యూఢిల్లీ విలేఖరి]

[దేశంలోని క్షామపరిస్థితుల విచారించవలసిందని కేంద్రప్రభుత్వం నియమించినవుడ్ హెడ్ కమిటీ నివేదిక పూర్తి అయినది. త్వరలోనే ప్రకటితము కావచ్చును, నివేదిక సారాంశము కొంత ఆంధ్రపత్రిక 3 వ తేదీ సంచికలో ప్రకటింపబడినది. పూర్తివివరాలను ఈ దిగువ ప్రకటించుచున్నాము.]

బెంగాలు క్షామంగూర్చిన ఉడ్ హెడ్ కమిటీ నివేదిక ప్రథమభాగం వెలువడింది. మిస్టర్ అఫజలుహుస్సేనుగారు భిన్నాభిప్రాయం తెలిపిరి. నివేదిక మొత్తంపై బెంగాలుపై తీర్పువలె నుంది, అందలి సారాంశం ...

... చేత నిరాకరించుటయు, లీగేతర మున్నులు లేని మంత్రివర్గంలో యితర ప్రధాన పార్టీలవారు చేరనిరాకరించుటవల్లను మంత్రివర్గాలు విఫలమయినట్లు వాకు తెలిసెను.

ప్రభుత్వపు పొరబాట్లు

... ఇతర రాష్ట్రాలలో యిట్టి చిక్కులు నేర్పుగ ప్రభుత్వం ప్రజల సహకారంవల్ల తప్పించబడినవి. 1943 సం॥ లో బెంగాలు ప్రభుత్వంవారి

గ్రంథాలయాలబాధ్యత

శ్రీ ఉన్నవ లక్ష్మీనారాయణ

ఈ 22వ వనపాలప్రవేశ తాలూకా 7వ గ్రంథాలయ మహాసభ చిలకలూరిపేటలో శ్రీ ఉన్నవ లక్ష్మీనారాయణగారి అధ్యక్షతను జరిగింది. ... గారు ప్రారంభించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కవులు కావ్యగానం చేశారు.

అధ్యక్షోపన్యాసం

మన పూర్వులు శాస్త్రాలు మొదలగువారు ఏ గ్రంథములు చదివారో తెలియదు. పూర్వం చాల తక్కువమంది కవులుండే వారు. కాళిదాసు, భవభూతి, వంటి మొదలైన కవులు ఆనాడు లేరు. కాని యీనాడు చాలమంది కవులు ఉండి, చాల పుస్తకాలు వచ్చినాయి. ...

... విజ్ఞానాన్ని అందించి సంఘోన్నతికి, జాతి ఔన్నత్యానికి దారిచూపేట్లుగా చేయాలి.

సంఘానికి రాజామానూరు వెంకట జానకిరామారావుగారు అధ్యక్షులుగా, కనుపర్తి శ్రీకృష్ణశర్మగారు కార్యదర్శిగా ఎన్నిక అయినారు.

ఆరు మాసములలో మాచ్ ఖండ్ ప్రాజెక్టు ప్రారంభం

ఒరిస్సా ప్రభుత్వంవారి కలసిరాని వైఖరే ఇంత ఆలస్యానికి కారణము!

['ఆంధ్రపత్రిక' ప్రత్యేక విలేఖరి]

మదరాసు, మే 6: మాచ్ ఖండు హైడ్రో ఎలక్ట్రికు ప్రాజక్టు నిర్మాణం ఆరు నెలల లోగా ప్రారంభమయే అవకాశం లేదని, గూఢిగా తెలియుచున్నది.

నదిలోని "డైవెర్షను వైట్సు" ఆఫీసు కాలువ జయపురం మాదుగుల జమీందారు ... అంతా జరిగేసరికి, ఎలాగయినా ప్రాజక్టు పని ప్రారంభించడానికి యింకను ఆరునెలలు పని పెంచబడు చున్నది.

అన్వయిజరు రామమూర్తిగారు, వేరు ఉద్యోగంలో నున్నపుడు, గత ఆగస్టులో కటకంలో జరిగిన ఉభయరాష్ట్ర ప్రతి...

గంటలపంచాంగం

పార్థివ సం॥ నిజచైత్ర బ॥ దశమి
1945 సం॥ మే 7 సోమవారం
సా॥ ద సా 3-21 శ ప 3-39 వర్జ్యం 3-41 మొ 5-11 కు.
బ॥ ఏకాదశి మే 8 మంగళవారం
మం॥ ఏకా ప 1-2 పూభా ఉ 8-13 ఉ భా తె 6-34 వర్జ్యం సా 5-9 మొ 6-39 కు.



ఆంధ్రపత్రిక

ఒరు లేయవి యొనరించిన, నరవర యప్రియము తన మనంబున కగు. దా నొరులకు నవి సేయకునికి, పరాయ ణము పరమధర్మపథముల కెల్లన్. (మహాభారతము)

1945-వ సం॥ మేనెల 7-వ తేదీ సోమవారము

"స్వతంత్ర భారతవాణి"

యుద్ధముకన్న శాంతి తమాషాగా ఉండునన్న అభిప్రాయమునకు రోజులు గడచినకొద్దీ బల మెక్కువవుతున్నది. యుద్ధము, ఆఖరు రంగమున పడి, నేడో రేపో ముగియునేసరికి, అదివరకు యుద్ధవత్తిడివల్ల చాటున అణగి యున్న భేదాభిప్రాయములు తలెత్తుచున్నవి.

చివరకు బ్రిటిషు రాజ్యాంగవేత్తలు ఎంతగట్టి ప్రయత్నము చేసినప్పటికీ భారతసమస్య ప్రసక్తి శాన్‌ఫ్రాన్‌సిస్కో సమావేశంలో రాక తప్పినది కాదు. పోలెండుకు ఆహ్వాన మంపటానికి బ్రిటిషు అమెరికాలు కలిసి రష్యా సూచనను త్రోసివేసే సరికి, రషియా ప్రతినిధి మాలటావు బ్రిటనుకు రుచికరం గాని భారత ప్రాతినిధ్యమును, భారత అస్వతంత్ర అంతస్థును గూర్చి ప్రసంగించాడు. "భారతదేశం ప్రస్తుతం అస్వతంత్ర రాజ్యమైనప్పటికీ ఈ సభకు ఆహ్వానించటానికి బ్రిటిషు వారి కోరికను మేము మన్నించినాము" అని మాలటావు ప్రకటించాడు. తాము బ్రిటనుకోరికను మన్నించినప్పటికీ, బ్రిటను పోలెండుకు ఆహ్వాన మంపె విషయములో తమ కోరికను మన్నించడము లేదని రష్యా ప్రతినిధి ఎత్తిపొడుపుగా అనియుండవచ్చును. అంతే గాని నిజముగా భారతప్రతినిధుల అసందర్భ ప్రాతినిధ్యములను గమనించి వ్యాఖ్యానించి యుండడు. పోలెండు ప్రాతినిధ్య తగాయిదా కనుక లేకపోయిన, మాలటావు భారత ప్రసక్తిని తెచ్చియుండెడి వాడు కాడేమో? అస్వతంత్రమైన భారత ప్రాతినిధ్యాన్ని "మేము" అంగీకరించినపుడు పోలెండుకు ప్రాతినిధ్య మెందుకివ్వకూడదను వాదమునకు మించి మరొక ప్రయోజనము మాలటావు ప్రసంగమువల్ల లభ్యమవునని ఊహించుకొనవీలులేదు. అనుకూలమగు ఓట్లసంఖ్యకొరకు తప్ప మరేవిధముగాను భారతప్రతినిధులవల్ల బ్రిటనుకూ, పోలెండు ప్రతినిధులవల్ల రష్యాకుఉపయోగముండదు. కాని రష్యా మాత్రము పోలెండుకు ఆహ్వాన మంపకుండా, అర్జెంటైనాకు మాత్రము ఆహ్వానమంపినప్పటికీ కూడ ఫ్రిస్కో-సమావేశములో పాల్గొన నిశ్చయించినందువల్ల బ్రిటనుకు నైతికంగా దెబ్బ అని చెప్పవలసి యున్నది. అంతమాత్రముచేత బ్రిటను, భారత ప్రతినిధులను తిప్పి స్వదేశమునకు పంపునని గాని, నాదిస్థానే నిజమైన భారతప్రతినిధులను ఆహ్వానించునని గాని తలచడానికి వీలులేదు. తమకు జరిగిన అవమానమువల్ల భారత ప్రతినిధులు తమంతట తాము ఫ్రిస్కో సమావేశమునుండి ఉపసంహరించుకుందు రనటానికి అసలు ఆస్కారము లేదు.

అయితే ఏదో ఒకకారణమువల్ల భారతదేశ స్వాతంత్ర్యసమస్య ప్రసక్తిని మాలటావు ఎత్తుట తటస్థించినది. ఇన్నేళ్లుగా యుద్ధము జరుగుచున్నప్పటికీ రష్యా బహిరంగముగ కూడ, భారతదేశమును గురించి పెదవికదపలేదు. ఇపుడు తమ అవసరాన్నిబట్టి మాట్లాడవలసివచ్చినది. "స్వతంత్ర భారత కంఠస్వరము వినగల సమయము రాగలదు అని మనందరికీ తెలుసు" అని మాలటావు ఫ్రిస్కో సమావేశములో ప్రకటించి యుండెను. ఈ ప్రకటన లాంఛనాయుతమైన గౌరవభావప్రకటనా లేక భారత స్వాతంత్ర్యసమస్యా పరిష్కారము యెడల నిజమైన ఆసక్తిని చూపుటయా? భారతదేశము ఎపుడో అపుడు స్వాతంత్ర్యము సాధించి ప్రజావిశ్వాసమును బడసిన ప్రతినిధులను అంతర్జాతీయ సమావేశములకు పంపు స్థితి రాగలదని అందరికీ తెలుసు. కాని ఇపుడే ఆపరిస్థితి ఏర్పడగలందులకు రష్యా ఏమైనా సాయపడి, ప్రయత్నించుటకు సిద్ధముగ నున్నదా? అనునదే ప్రశ్న.

భారతసమస్యను ప్రపంచ దృష్టికి తేవలెనని అకుంఠితదీక్షతో ప్రస్తుతము అమెరికాలో తీవ్ర ప్రచారము చేయుచున్న శ్రీమతి విజయలక్ష్మీపండిట్ ఒక నివేదికను తయారుచేసి శాన్‌ఫ్రాన్‌సిస్కో సమావేశ ప్రతినిధులకు అందచేసినది. ఎవరైనా ప్రతినిధి ఉపపాదించిన తప్ప ఈ నివేదిక చర్చకు అవకాశము లేదు. భారత ప్రతినిధులు అంతధైర్యముచేసి దీనిని ప్రతిపాదింపజాలరు. "స్వతంత్ర భారత కంఠస్వరము వినగల సమయము రాగలదని" రష్యన్ ప్రతినిధి కమిసార్ మాలటావు చెప్పియుండెను. "ఆ కంఠస్వరము నిపుడే ఎందుకు వినకూడదు?" అని విజయలక్ష్మి పండిట్ ప్రశ్నించుచున్నది. దీనిని సాధించ మాలటావు సాయపడునా? "భారతస్వాతంత్ర్యసమస్య ఏ విధముగా నైనా సాన్‌ఫ్రాన్‌సిస్కో సభలో చర్చకు వచ్చునని నేను నమ్మను. ఒకవేళ దాని విషయమున ప్రస్తావన జరిగిన అది సక్రమముకాదని త్రోసివేయబడును" అని అమెరికను ప్రతినిధి కమాండర్ స్టాసిన్‌గారనిరి.

కాని ఇయాన్ మనోరిగారిలా అనుచున్నారు. "నిజానికి భారత సమస్య కూడా పోలిషు సమస్య అంత చర్చనీయాంశమైనది" కాబట్టి ఎవరి ఏయుక్తి ననుసరించి ఈరెంటిని త్రోసివేయ నిశ్చయించినప్పటికీ కూడ ఏదో రూపంలో తలెత్తకమానవు. ఈ సమావేశములో కాలనీల ప్రసక్తి వచ్చినపుడు భారతదేశప్రసక్తి రాకమానదు. భారతదేశం వెనుకబడిన దేశంగా భావింపబడదనీ, అందువల్ల ధర్మకర్తృత్వవిధానము క్రింద రాదని బ్రిటిషు అధినివేశమంత్రి చెప్పి యుండెను. అయితే భారతదేశ అంతస్తు ఏ రూపము పొందునో నిర్ణయింపబడవలసియున్నది. అంతర్జాతీయ సమావేశములలో ప్రాతినిధ్య ముండి, దాని కనుగుణముగా, జాతీయాంతర్జాతీయ వ్యవహారములందు స్వాతంత్ర్యము లేక అధికారరహితమైన బాధ్యతానిర్వహణ ముండి, స్వచ్ఛమైన శాంతిస్థాపనకు భారతదేశము సహాయకారి కాజాలదు. తన పూర్వచరిత్ర, విజ్ఞానము, నాగరికత ప్రస్తుతముస్వస్వాతంత్ర్య సాధనకు అవలంబించిన అహింసాయుతమార్గమును బట్టి, భారతదేశము ప్రపంచమునకు ఒక నూతన శాంతిసందేశము నివ్వగల గౌరవస్థానములో నున్నది. కాబట్టి స్వతంత్ర భారత స్వరమును వినబడనియనంతకాలము శాంతిసందేశమును శాంతిస్థాపనను అణచివేసినట్లే అవును.

డా॥ అంబేద్కరుగారి కొత్త సిద్ధాంతం

"పాకిస్తాను ప్రస్తుతం అనవసరం"

(స్వకీయ విలేఖరి)

బొంబాయి, మే 5: ఇండియా ప్రభుత్వపు కార్మికశాఖాసభ్యులను డా॥ అంబేద్కరుగారు నేటిసాయంకాలం ఢిల్లీనుంచి బొంబాయికి విచ్చేసిరి. మాపత్రికా విలేఖరితో మాట్లాడుచూ అంబేద్కరుగారు యిలా అన్నారు:

పాకిస్తాను అవసరమని నేను నాగ్రంథంలో వ్రాసియున్నాను. నాగ్రంథం రెండుసార్లు ముద్రింపబడింది. ఈరెండు ముద్రణల ప్రతులున్నూ అమ్మకమైనవి. కాని, ప్రస్తుతదేశ పరిస్థితులనుబట్టి పాకిస్తానుతో పనిలేకుండానే భారతదేశ రాజ్యాంగవిధానమును సంస్కరించుటకు తగిన వ్యవహారపద్ధతిని నిర్ణయించుటకు సిద్ధంగా ఉన్నాను. ఈ కొత్తపద్ధతి అన్ని మత సంఘమువారికి అంగీకారయోగ్యంగా ఉండగలదు.

అఖిలభారత షెడ్యూల్డు జాతుల మహాసభ రేపు సమావేశమవుతుంది. ఆ సమావేశంలో నేను సంకల్పించిన కొత్త పరిష్కారమార్గం సూచిస్తాను. నేను సూచించడి కొత్త రాజ్యాంగవిధానంలో 93 సె॥ ప్రయోగించవలసిన అగత్యముండదు. కేంద్రప్రభుత్వంలో గాని రాష్ట్రీయప్రభుత్వంలో గాని, అధికసంఖ్యాక సంఘమువారికి అధికసంఖ్యాక సభ్యత్వ స్థానములేర్పడుంటాయి. కాని, అల్పసంఖ్యాక పక్షములవారికి ఉండేస్థానములనుబట్టి దామాషా రేటుగానే అధికసంఖ్యాకస్థానములు నిర్ణయింపబడగలవు. ఇక ప్రభుత్వకార్యనిర్వాహకవర్గంలోని వారు కేంద్రమునందైనను రాష్ట్రములలోనైనను సభ్యులు పాదింపుటకును వోట్లనిచ్చుటవును అధికారముల కలిగి ఉంటారు. అధికసంఖ్యాకపక్షము వారిలోనుండి ప్రధానమంత్రియును, ఇతర మంత్రులను శాసనసభవారిచే ఎన్నుకోబడవలెను. అల్పసంఖ్యాకపక్షముల తరఫు మంత్రులు ఆయా అల్పసంఖ్యాకపక్ష శాసనసభ్యులచే ఎన్నుకోబడవలెను.

ఎన్నుకోబడిన కార్యవర్గ సభ్యులు (అనగా మంత్రులు) కేంద్రంలో గాని, రాష్ట్రములలో గాని శాసనసభాయుర్దాయము ఎంతవరకున్నదో అంతవరకు అధికారంలోనే ఉంటారు. ఇది పార్లమెంటరీ పద్ధతి కాకపోవచ్చును. కాని యీ పద్ధతి వల్ల 93 సె॥ అమలుపరచి సర్వాధికారం గవర్నరులే చలాయించడానికి అవకాశం ఉండదు.

సప్రూకమిటీ సలహాలు

ఆంగ్లో - ఇండియనుల భయము

న్యూఢిల్లీ, మే 3: 'ఒక ముఖ్య షరతుకు లోబడి, అనగా కేంద్ర కార్యవర్గములో మా సంఘమువారికి ఒక స్థానము వుండవలెను షరతుకు లోబడి నేను సప్రూకమిటీ నివేదిక నంగీకరించి దానిలో సంతకము జేసితిని.' అని తెలుపుచు ఆంగ్లో-ఇండియను నాయకుడను ఆంథోనీగారు భారత ప్రభుత్వమువారికి లేఖ వ్రాసినట్లు తెలియుచున్నది.

వేవెలు రాయబారఫలితంగా కేంద్రమున అన్నిపక్షములవారితో కూడిన కార్యవర్గ మేర్పడునని తలచుటవల్లను, కేంద్ర కార్యవర్గములలో తమసంఘమువారికి ప్రాతినిధ్యము లేకుండ చేసెదరను భయమువల్లను ఆంథోనీగారు భారతప్రభుత్వమునకు ఈ లేఖ వ్రాసిరని భావింపవచ్చును. భారతదేశమునకు స్వాతంత్ర్యము చేకూరునప్పుడు ఏర్పడు రాజ్యాంగ విధానములో ఆంగ్లో ఇండియనులకు కేంద్ర కార్యవర్గములో ఒక స్థానమును సప్రూ కమిటీవారు ప్రత్యేకించి రనుమాట వాస్తవమే కాని తాత్కాలికముగా యేర్పడు ప్రభుత్వములో యిట్టి యేర్పాటేమియు లేదు. తాత్కాలిక ప్రభుత్వము నేర్పరుచునప్పుడు ప్రధాని సాధ్యమైనంతవరకు శాసనసభయందలి యితర ముఖ్య పక్షముల విశ్వాసమునకు పాత్రులగువారిని మంత్రివర్గములో చేర్చవలెనని సప్రూకమిటీవారు చెప్పిరి. ఆంగ్లో ఇండియనులు, షెడ్యూల్డు తరగతులు, భారత క్రైస్తవుల ప్రతినిధులు ప్రస్తుత ఎసెంబ్లీలో ప్రభుత్వ నియోజిత సభ్యులైయున్నారు. ఏ పార్టీతోను వీరికి సంబంధము లేదు. సప్రూ కమిటీ సలహాలను బట్టి చూచినయెడల వీరికి కేంద్ర కార్యవర్గములో స్థానమువుండదు.

హిమ్లర్ ప్రాధేయం

పూర్తివివరాల ప్రకటన

వాషింగ్‌టన్; మే 3: హిమ్లరుదాసోహపువార్తనుగూర్చి ప్రస్తుత రాజ్యాంగ కార్యదర్శి జోసెఫ్‌గ్రూ ఈదినపరివృత్తాంతము ఇవాళ వెల్లడించాడు.

ఏప్రిల్ 24-గం సాయంత్రం 5. (తూర్పు యుద్ధపు కాలమానం) స్వీడన్ విదేశాంగ మంత్రి గంథర్ స్వీడన్‌లోని అమెరికన్ బ్రిటిష్‌మంత్రులను పిలిపించుకొని హిమ్లర్ దాసోహపు కబురు చెప్పాడు.

ఏప్రిల్ 24 రాత్రి 9 గం. అమెరికన్ మంత్రి జాన్సన్ రాజ్యాంగశాఖకు కేబుల్ పంపాడు. దాని సారాంశం ఇది. "హిమ్లర్ కోరికపైన కౌంట్ బెర్నడోట్, ఏప్రిల్ 23 న రాత్రి 7 గంటలకు లూబెక్‌లో హిమ్లరును కలుసుకొన్నాడు. హిట్లరు చాలా జబ్బుగా ఉన్నాడు. ఈపాటికి చనిపోయి ఉంటాడు, మహా అయితే 2 రోజులకన్న బతకడు అని చెప్పాడు. హిట్లరు మెదడు చిట్లి బాధపడుతున్నాడనీ, గనక, హిమ్లరుకు సంపూర్ణాధికారం ఉందనీ, హిమ్లరు అంతరంగికుడు జనరల్ షూలెబర్గు చెప్పాడు. హాలండు సైతం పశ్చిమరంగాన అంతటా వశపడిపోయే నిమిత్తం ఐసెన్‌హోవరుతో తాను కలుసుకొనే ఏర్పాటు చేయించవలసిందిగా హిమ్లరు స్వీడిష్ ప్రభుత్వాన్ని కోరాడు. ఇందులో నార్వే, డెన్మార్కులు చేరినట్లైనా? అని బెర్నడోట్ అడిగాడు. నార్వే డెన్మార్కులలోని సేనలను అమెరికన్ బ్రిటిష్, లేదా, స్వీడిష్ పటాలాలకు వశపడవలసిందిగా చెప్తానని హిమ్లర్ చెప్పాడు. తూర్పు రంగాన పోరాటం సాగించగలనని ఆశ ఉందని, ఈ ప్రాధేయపుమనవి పశ్చిమరంగ మిత్రమండలికే నని హిమ్లర్ చెప్పాడు.

ఏప్రిల్ 25 సాయంత్రం 3 గం. అమెరికా అధ్యక్షుడు ట్రూమన్ గురువునూ, సేనావ్యవస్థముఖ్యులనూ కలుసుకొన్నాడు. చర్చిలుతో మాట్లాడాడు. స్టాలినుకు చెప్పాలని ఉభయులూ అంగీకరించారు. హిమ్లర్ మనవిని ఉటంకిస్తూ అధ్యక్షుడు మార్షల్ స్టాలిన్‌కు తెలియజేశాడు.

బ్రిటిష్ అమెరికా ప్రభుత్వాలు ఈ మనవిని త్రోసివేయదలచినట్లున్నూ, బ్రిటన్ అమెరికా రష్యాలకు వేమరతుగా లోబడితేనే ఒప్పుకోవడం అవుతుందని తెలుస్తున్నట్లుగా స్టాలిన్‌తో చెప్పాడు!

ఏప్రిల్ 26 మిట్టమధ్యాహ్నం వాషింగ్‌టన్‌లోని సోవియట్ ప్రతినిధి నావికోవ్ గురువును కలుసుకొన్నాడు. అధ్యక్షుడు తెలిపినసమాచారానికి కృతజ్ఞత తెలుపుతూ స్వీడన్‌కు పంపదలచిన కబురుకు అంగీకరిస్తూ మార్షల్ స్టాలిన్ పంపిన జవాబును గురువుకు తెలియపరిచాడు. జోసెఫ్‌గ్రూ వెంటనే ఈవర్తమానం అధ్యక్షుడికి తెలిపాడు. అధ్యక్షుడు 1 గంటకు స్వీడన్‌లోని అమెరికన్ మంత్రికి తంతివార్త పంపాడు. అన్నిరంగాలలోనూ మూడు మిత్ర ప్రభుత్వాలకు వేమరతుగా లొంగిపోతేనే ఒప్పుదల జరుగుతుందనీ అలా ఒప్పుదల అయ్యే పక్షంలో జర్మన్‌సేనలు స్థానిక సేనాపతులకు వశపడాలని, జర్మన్ల ప్రతిరోధం ఉండేచోట మిత్రసేనలు మొత్తుతూనే ఉంటాయనీ అధ్యక్షుడు తెలిపాడు.

ఏప్రిల్ 27 మిట్టమధ్యాహ్నం స్టాక్‌హోం (స్వీడన్ ముఖ్యపట్నం) లోని అమెరికన్‌మంత్రినుంచి అధ్యక్షునికి వార్త. అధ్యక్షుడు తెలిపిన వృత్తాంతం స్వీడిష్ విదేశాంగ కార్యాలయానికిన్నీ కౌంట్ బెర్నడోట్‌కున్నూ తెలుపబడిందనీ బెర్నడోట్ 27 ఉదయం, హిమ్లర్‌కు తెలపడానికి ఫ్లెన్స్‌బర్గు పోయినాడు. ఈ ఊరు డెన్మార్కు సరిహద్దుకు దిగువగా జర్మనీసరిహద్దులో ఉంది.

మే 1-రాత్రి 8 బెర్నడోట్ నాడే స్టాక్‌హోంకు తిరిగివచ్చాడని అధ్యక్షుడి వర్తమానం తెలియపరిచాడనీ జవాబురాలేదనీ చెప్పినట్లు అమెరికన్‌మంత్రి తెలుపుకొన్నాడు.

హిమ్లర్ సంభాషణలను గురించి అనేక గాథలు ప్రచారం ఔతున్నందున సరియైన వర్తమానం చెప్పదలచి మొట్టమొదటినుంచీ చిట్టచివరివరకూ ఎలా ఏమేమి జరిగిందీ వెల్లడిస్తూ యథాతథంగా జరిగిన పరివృత్తాంతం తయారుచేశానని ప్రస్తుత రాజ్యాంగ కార్యదర్శి జోసెఫ్‌గ్రూ తెలిపాడు.

ఈ సందర్భమున భూలాభాయ్ దేశాయి స్కీమునుగూర్చి ఒక్కమాట చెప్పవలెను. ఈస్కీము ననుసరించి కాంగ్రెస్ - లీగు నాయకులను నాయకులు కార్యవర్గములో గవర్నరు జనరలు నామినేషనుకై పేర్లు సూచింతురు. ఇచ్చటగూడా కేవలము జనాభానుబట్టి వివాదించిన యెడల ఆంగ్లో ఇండియనులకంటె ముందు ప్రాతినిధ్యము కోరు హక్కు షెడ్యూల్డు తరగతులకు సిక్కులకు భారత క్రైస్తవులకు వుండును. పార్శీల సంఖ్యకంటె ఆంగ్లోఇండియనుల సంఖ్య 12 వేలు మాత్రమే హెచ్చు.

కిరణాలు

"బీర్బల్"

ఇద్దరు కోసెక్కులు—మేదినోత్సవాలు—సంస్థానాలు—ముసోలినీ మరణం.

1917 సం॥లో రష్యాలో విప్లవం జరిగినప్పట్నుంచి, ఘరానామనుష్యు లెవరైనా బయటప్రయాణం చేయవలెనంటే, తమ వెంట కాపలాగా కొసాక్కు భటులను ఉంచుకొని ప్రయాణం చేయవలసి వచ్చేది. ఇద్దరు యూదీయవర్తకులు తమ వెంట కొసాక్కు భటులను ఉంచుకొని ఒక్క రైలుపెట్టెలో ప్రయాణం చేస్తున్నారు. మొదటి వర్తకుని భటుడు రెండవ వర్తకుని తన పిస్తోలుతో కాలుస్తానని బెదరించడం ప్రారంభించాడు. అప్పుడు రెండవ వర్తకుని భటుడు లేచి, "నీవు నా యజమానిని కాలిస్తే, నేను నీ యజమాని మీద పిస్తోలు కాలుస్తాను జాగ్రత్త: అని బెదరించాడు. ఇండియా విషయంలో బ్రిటిషువారు అవలంబిస్తున్న ధోరణిని గూర్చి ఫ్రిస్కో-సభలో మోలటోవ్ పల్కిన ఎత్తిపొడుపు మాటలు చూస్తే పైనజెప్పినకథ జ్ఞప్తికి వస్తోంది. మోలటోవ్ అన్నమాట ఏమిటంటే "పోలండులో నేను చలాయిస్తున్న ఇంపీరియలిజమునుగూర్చి నీ వ్యాఖ్యానం చాలించకపోతే, ఇండియాలో నీవు చలాయిస్తున్న ఇంపీరియలిజం నేను లోకానికి వెల్లడి చేసి అల్లరిచేస్తాను." అన్నాడు. రష్యా ఆశ్రితరాజ్యాలుగానున్న పోలెండు వగైరాలకు ఫ్రిస్కో-సభలో ప్రత్యేకప్రాతినిధ్యం యివ్వకపోవడంవల్ల రష్యావిదేశాంగ మంత్రి ఇండియాను ఆయుధంగా స్వీకరించి బ్రిటిష్‌వారిమీద ఒకదెబ్బకొట్టాడు.

ఫ్రిస్కో-సభా సమావేశంలో అధ్యక్షత ఎవరు వహించాలనే అల్పవిషయంలో కలతలు రావడానికికూడా పైజెప్పినఈర్ష్యయే కారణం.

తొల్లి జారు చక్రవర్తులనాటి రష్యను సామ్రాజ్యమును పునః ప్రతిష్ఠించుటకు రష్యా ప్రభుత్వము నేడు విశ్వప్రయత్నం చేయుచున్నదనే విషయమును ఇంకా లోకం పూర్తిగా గ్రహించవలసియున్నది. నేడు ఫ్రిస్కో-సభలో రష్యాతరఫున నిలువబడి రష్యా మాటకు అడుగుదాటకుండా వోట్లు ఇచ్చే రెండు అనుచర రాజ్యాలు ఉన్నాయి. (1) జెకోస్లోవేకియా, (2) యుగోస్లోవియా. కాని, రష్యాకు ఇంకా 10 అనుబంధ రాజ్యాలు ఉన్నాయి. (1) ఫిన్లండు, (2) లట్వియా, (3) లిథూనియా, (4) ఎస్తోనియా, (5) పోలెండు, (6) రుమేనియా, (7) బల్గేరియా, (8) హాంగరీ, (9) ఆస్ట్రియా, (10) ఆల్బేనియా. ఇవిగాక రష్యాతరఫున లెక్కింపవలసిన రాజ్యప్రాంతాలు. (1) టర్కీ, (2) ఉత్తర పరిషియా, (3) మంచూరియా, (4) ఉత్తర చైనా, (5) జర్మనీలో కొంతభాగం ఉన్నాయి. ఫ్రాన్సు ఒకప్పుడు చాలా పెద్దరాజ్యం. అది నేడు రష్యాను ఆశ్రయించుకొనియున్న ఉపగ్రహంగా ఉంది. కాబట్టి ఇంతటితో నైనా స్టాలిను తన ఆట ఆపవలసినదని అమెరికా ప్రెసిడెంటును ట్రూమనుగారున్నూ, చర్చిలున్నూ ఎందుకు కోరుతున్నారో సులభంగా గ్రహించవచ్చు.

ఈ పరిస్థితుల అంతర్గత ప్రభావం అమెరికా ఇంగ్లండులకు కంటకంగా ఉన్నప్పటికీ, దానిని ఎదిరించి ఏమీ అనలేని స్థితిలో అమెరికా ఇంగ్లండులున్నాయి.

జర్మనీలోని స్టట్‌గార్టు పట్టణమును ఫ్రెంచి సేనలు ఆక్రమించాయి. అయిసెన్‌హోవరుసేనానివద్దనుంచి ఉపటికీలక్ష్యంచేయకుండా వెళ్లి ఫ్రెంచిసేనలుఆక్రమించాయి. దానిని బట్టిచూస్తే బ్రిటిషువారి ఆజ్ఞలను అమెరికావారి ఆజ్ఞలను ఫ్రెంచివారు బుట్టదాఖలు చేస్తున్నారని అర్థమౌతోంది. కారణమేమిటంటే రష్యాయొక్క అండ చూచుకొని, ఫ్రాన్సు ఆప్రకారంగా వ్యవహరిస్తోంది.

మంచూరియాను చైనాకు తిరిగి లభింపజేస్తామని కెయిరో నగరంలో యీ వెల్టున్నూ చర్చిలున్నూ వాగ్దానంచేసి అభయహస్తమిచ్చారు. కాని, చైనాలోని అమెరికను రాయబారియగు పాట్రిక్ హర్లీగారు మొన్న నీను న్యూ ఏప్రిలు 28 తే మాట్లాడుచు "చైనా ప్రభుత్వం తన భవిష్యత్తును తనకు చేతనైనట్లుగా తానే నిర్ణయించుకోవాలి." అన్నాడు. మంచూరియా విషయంలో కూడా మేము ప్రసక్తి జేసికొనము అనే భావంతోనే నవరు అమెరికను రాయబారి మాట్లాడియున్నట్లయితే, కెయిరోలో చేసిన వాగ్దానమును అమెరికావారు రద్దు చేసికొన్నట్లే అవుతుంది.

ఇతర దేశాలతోటీకు ఒక్క అంగుళ ప్రదేశమైనా తనకు అక్కరలేదని చాటించుచుండెడి రష్యా రాజ్యము యీ ప్రపంచ సంగ్రామంవల్ల అపారమైన అన్య రాజ్యాలను ఆశ్రమ రాజ్యంగా తయారైంది. పూర్వం నెపోలియను కూడా ఇట్లాగే ఫ్రాన్సులోని విప్లవమును శాంతింప జేసి ఫ్రాన్సుకు కష్టైముసు బిగబట్టి ఇతర రాజ్యాలమీదకు దండయాత్రలు సాగించాడు.

జెకోస్లోవేకియాకు మాజీ ప్రెసిడెంటును డా॥ బెనిస్ తిరిగివచ్చాడు. కాని జెకోస్లోవేకియాలో పత్రికా స్వాతంత్ర్యం ఇంకా ఏర్పడలేదు. జెకోస్లోవేకియా నుంచి ఇంకా పారిపోయి రాజ్యాలకు స్వేచ్ఛగా రహదారి సౌకర్యంలేదని సంక్షేపిస్తున్న పత్రిక వ్రాసింది. అక్కడ దేశంలోవున్న పశువులు వస్త్రాలు ఆహార పదార్థాలు ఇవన్ని రష్యనుసేనలు తమ అవసరంకోసం వశపరచు కుంటున్నాయి.

అయిరోపా ఖండంలో వేరేఎండ్ల క్రిందట ఎటువంటి ఘోరదుస్థితి ఏర్పడెనో ఇప్పుడుకూడా అటువంటిదుస్థితి ఏర్పడింది. ఇటాలియను దేశభక్తదళసభులు అనగా కమ్యూనిస్టులు ముసోలినీని ఉరితీశారు. రోమునగరంలో ఉన్న ఇటాలియను ప్రభుత్వంమాట లెక్కచేయకుండానే ఇటాలియను కమ్యూనిస్టులు యీ పని చేశారు. ఈ ఘోరదృశ్యమును గ్లోబ్ విలేఖరియిలావర్ణించివ్రాశాడు:—"23 సం॥లు ఏకఛాటిగా ఇటలీకి సర్వ స్వతంత్రాధికారిగా పాలించినముసలోనీమిలానులో నిప్లాజాలో రెటూవద్ద నిస్త్రీ వ శవమై పడియున్నప్పుడు, జనులు పశువులమందవలె క్రిక్కిరిసి త్రొక్కిసలాడుచు ముందుకు త్రోసికొనివచ్చి ముసలోనీ శవంమీద ఉమ్మివేశారు. 25 వేలమంది ప్రజలు యీ విధంగా ఆ నాడు రోషావేశులై అతనిమీద ఛీ! అని ఉమ్మివేశారు. ముసలోనీయొక్క రెండుకాళ్ల మధ్య అతని ప్రేయసియగు సౌందర్యరాణియైన క్లారెట్టా పెటాసీ శవమును పరుండబెట్టారు. ఆమెనుకూడా వెనుకనుంచి వీపుమీద తుపాకీతో కాల్చి చంపివేశారు. చచ్చిపడియున్న ముసలోనీ శవంమీద ఆకమ్యూనిస్టు దేశభక్తులగు ఇటాలియనులు ఇంకా తుపాకీగుండ్లు తిరిగి కాల్చారు. అతని యెడల తమ రోషద్వేషములను అతిరాక్షసంగా ప్రకటించారు. మధ్యమధ్య ఒకొక్కక్కడు ఆ గుంపులోనుండి ముందుకు తోసికొనివచ్చి సర్వాధిపత్యం వహించిన ఆ ముసలోని శవంమీదనుంచి ఇష్టంగా తొక్కుతూ నడిచి పోతూ ఉండెను."

మే దినోత్సవములు

మేనెల 1 తేదిని బొంబాయిలోకూడా మే దినోత్సవాలుజరిగాయి. రష్యా తరఫు అభిమానంగలవారేకాదు. సంస్థానాధీసుల తరఫునను వారి సచివులతరఫునను కూడా యీ మే దినోత్సవాలు జరిగాయి. ఈ ఉత్సవముయొక్క అంతరార్థ మేమిటో వారిలో ఎవ్వరూ గ్రహించకుండానే జరిపించారు. అదికూడా ఒక ఉత్సవదినం అనుకున్నారు. లండనులో కూర్చుండి వేవెలు ప్రభువు క్రొత్త రాజ్యాంగపద్ధతి నొకదానిని తయారుచేస్తున్నాడు. గనుక, దానికి తగిన ప్రతిక్రియ నొకదానిని, సంస్థానాధిపతుల మంత్రులు తయారుచేస్తున్నారు. మున్ముందు దేశంలోని అనేక పెద్దపరిశ్రమలకు గవర్నమెంటువారే పెట్టుబడిపెట్టి ప్రభుత్వపు కంట్రోలులో అనేక పరిశ్రమలను నిర్వహించుటకు నిశ్చయిస్తున్నారు. ఈక్రొత్త ప్రభుత్వ సంకల్పం సంస్థానాధిపతులను చాలా కలవరపడచుచున్నది. యూరపులో యుద్ధం ముగియగానే లండనులో జరిగే విజయోత్సవాలకు సంస్థానాధిపతు లెవరెవరు లండనుకు వెళ్లవలెనో ఆ ఉత్సవాల సందర్భంలో ధరించుటకు ఎటువంటి దుస్తులను సిద్ధం చేసుకోవలెననే సమస్య కూడా వారినిప్పుడు బాధిస్తోంది.

సంస్థానాధీసు లందరి తరఫునను ఒక పెద్దను సంస్థానాధీసులే ఎన్నుకోవలెనని సప్రూకమిటీ సూచించింది. నిష్పక్షిక సభా నాయకులు యీ సలహాను నిరాకరించలేదనీ కూడా సప్రూకమిటీ నివేదించింది. కనుక, సంస్థానాధిపతులు తమ తరఫు నాయకుడ్నెవనిని ఎన్నుకోవలెననే విమర్శలలో పడ్డారు. యుద్ధం త్వరలో సమాప్తమవుతోంది. లండనులో వేవెలు ప్రభువు ఏవో క్రొత్త ముసాయిదాలు వేస్తున్నాడు. మున్ముందు భారతదేశ ప్రభుత్వము సమాఖ్యపద్ధతిగా ఉండబోవుచున్నది. సంస్థానాలు కూడా యీ ఫెడరేషనులో (సమాఖ్యలో) తగినంతమంది తమ యిష్టానుసారం చేరినప్పుడే ఫెడరేషను అనేది ఇండియాకు ఏర్పడ గాలదని 1935 సం॥ ఇండియా రాజ్యాంగ చట్టంలో నిబంధింపబడి ఉన్నది. కాబట్టి ఫెడరేషను అనేది ఏర్పడకుండా చేయాలంటే ఆపని సంస్థానాధిపతుల చేతులోనే ఉంది. కాని, క్రిప్సుగారు చేసిన కొత్త సూచనల ప్రకారంగా సంస్థానాధీసులు తమయిష్టమైతే ఫెడరేషనులో చేరవచ్చును. లేదా చేరక పోవచ్చును. వారిలో నిమిత్తం లేకుండానే ఫెడరేషను అనేది ఇండియాలోని ప్రజా పరిస్థితులయొక్క నిర్ణయాను సారం ఏర్పడగలదు. కాబట్టి ఫెడరేషనులో చేరితే మాకేమి లాభాలు చూపిస్తారు? అని బేరాలు ఆడుటకు ఇప్పుడు సంస్థానాధీసులకు అవకాశం పోయింది. యుద్ధకాలంలో వారు అనేక సహాయాలు చేసియుండవచ్చును. కాని, అదిఅంతా ఇప్పుడేమీ అక్కరకురాదు. అవసరమేర్పడితే, బ్రిటిష్‌ఇండియా యీవస్తు నిజంగా స్వతంత్రరాజ్యం కావచ్చు. సంస్థానాలు మాత్రం శాశ్వతంగా బ్రిటిష్‌వారి దాస్యంలోనే పడియుండవచ్చు. అది చాల ఘోరకలిగా ఉంటుంది. కాబట్టి ఏవో ఒక మోక్షమార్గం చూడాలి. సంస్థానాధీసులు తమ ప్రజలమీద చలాయించే నిరంకుశాధికారాలన్ని వదులుకోవాలి. ప్రజాస్వామ్యాధికారం ప్రతిష్ఠించి ప్రజలసొమ్మును ప్రజల యిష్టానుసారం ప్రజలే ఖర్చుచేసికొనుటకు విడిచిపెట్టాలి. సంస్థానాధిపతులు మాత్రం తమ సొంత ఖర్చుకు కావలసిన మొత్తమును జీతబత్తెములవలె స్వీకరిస్తూ కాలక్షేపం చెయ్యాలి. జీతాలు తీసికొనే సంస్థానాధిపతులుగా తయారుకావాలి.

అప్పుడు యీపద్ధతిలో ప్రజానీకం ఏకమై భారతదేశ భవిష్యత్తును నిర్ణయించాలి. తమచేతులలో ఉన్న అధికారములను సంస్థానాధిపతులు ఎప్పుడు ప్రజాప్రతినిధులకు ఒప్పజెప్పడం? అనేది సంస్థానాధిపతులకే తెలియని రహస్య విశేషంగా ఉంది ఎవరి మూలంగానో సంస్థానాధిపతులకు బెదురుపుట్టి వారే ప్రజాప్రతినిధులకు అధికారం ఒప్పజెప్పుతారనే ఆశ సంస్థానాలలోని ప్రజలకు ఉంది, వారి ఆశలన్నీ ఆచరణలోనికి వచ్చి యీడేరవచ్చు.

[నేషనల్‌ప్రెస్ సిండికేట్]

హిట్లర్ - కైజర్

పాతికేళ్ల క్రితం 1918 నవంబరు 9 వ తేదీన కైయిజరు జర్మనీ ఇప్పటిలాగే మిత్రసేనల సమ్మెటపోట్లు తింటోంది. 1918 ఆగస్టు నాటికే జర్మను అధిష్ఠానవర్గం కూడా విజయాశను తిలోదకాలు విడిచింది. 1917 జూలైలోనే రీచ్‌స్టాగ్ సంధియత్నం చేయజూచింది. కాని అధిష్ఠానవర్గం అదమాయించి ఆపుచేసింది.

ఆఖరు క్షణందాకా జర్మను జాతి, వేటగాని దెబ్బ క్రూరమృగంలా విజృంభించి పోరవచ్చింది. ఒక తీరులేకుండా నాశనానికి దారితీసే పుంతలపడింది. నవంబరు 9 న ఇది తారస్థాయికి వచ్చింది. ఆనాడు బెర్లిన్‌లో విప్లవం తలచూపింది. ఒకనాడు జర్మను ప్రజనంతా చెయ్యెత్తి నడిపించిన కెయిజర్ పదవిని పరిత్యజించి భ్రష్టుడుగాక తప్పలేదు. హాలండులోని అతని విరోధులు గద్దెనెక్కారు. జర్మన్ రిపబ్లిక్‌ను స్థాపించారు. నాల్గు సంవత్సరాలు విరోధాభిఖండాన్ని ముంచి, తేల్చి, రక్తప్లావితంచేసిన ప్రథమ మహాసంగ్రామం రెండురోజుల తర్వాత శాంతించింది.

జర్మనుజాతి, జర్మనుసైన్యం ఎంత వేగంగా ఛిన్నాభిన్నమై విచ్ఛిన్నమై పోయిందీ గమనార్హం. 1918 అక్టోబరు 4 న యుద్ధ విరమణ ప్రసక్తి ప్రజల చెవిని బడింది. అక్టోబరు 29 న కొంతమంది నావికులు విప్లవం లేవదీశారు. నవంబరు 3 న మిగతా నావికాదళంవిప్లవధ్వజాన్ని నరపేసింది. మూడురోజులతర్వాత మ్యూనిచ్‌లో తిరుగుబాటు అందుకుంది. ఆరు రోజుల తర్వాత ఆ తిరుగుబాటు రాజధాని నగరానికి ప్రాకింది. కెయిజర్ త్రాహి త్రాహియై 'పాహి' 'పాహి' అనుకుంటూ పలాయనం చిత్తగించాడు. రాచరికం మంటకలిసిపోయింది. అనవసరంగా జాతిని, సంపదను బలిఇచ్చుటలో వశం అవివేకమని జర్మనులు చేతులు కాలాక గుర్తించారు. ప్రథమ సంగ్రామం విఫలమై అంతమైంది. (యు.సో.వి)

"వీటో" అధికారం

ఫ్రిస్కోసభలో

భేదాభిప్రాయాలు

శాన్ ఫ్రాన్సిస్కో, మే 5: ఐదు ప్రముఖ రాజ్యాల "వీటో" అధికార సమస్యపై బ్రిటను, అమెరికాల మధ్య భేదాభిప్రాయాలు స్పష్టంగ ఏర్పడినవని, అయితే ఈ భేదాభిప్రాయాలు ప్రతిష్టంభనకు దారితీయలేదని అధికారవర్గాలవారు అంటున్నారు. ఆర్థిక, సాంఘిక వ్యవస్థాపనసంఘ సభాధికా హెచ్చింపు విషయంలో కూడా భేదభావం వచ్చింది. ఈ భేదాభిప్రాయాలను చర్చలద్వారా సవరించుకోవడానికి ప్రయత్నం జరుగుచున్నది. ఇంకా ఇటువంటి పరిశీలన విషయంలో కూడా రష్యా, అమెరికాల మధ్య మరొక ఘర్షణ ఏర్పడవచ్చు.

ధర్మకర్తృత్వ సమస్య విషయంలో ఒక విచిత్రమైన ఏకాభిప్రాయం కుదిరింది.

ద్వితీయ ప్రపంచసంగ్రామ కారకుడు అడాల్ఫ్ హిట్లర్

లండన్, మే 1: పన్నెండేళ్లకు పైగా హిట్లర్ జర్మనీమీద రాజ్యం చేశాడు. అతడి రాజ్యాధికారం ఏ శాసనానికీ లోబడిందికాదు. ఆరేళ్లపైగా "సామూహిక శాంతి" మాసి లోకాన్ని డోలాయమానం చేశాడు. సంఘర్షణ కలుగుతుందనే బెదరింపుకు లోకం జంకిపోగా హిట్లరు 6 కోట్ల జర్మను బలగంతో పార్టీ నిర్మించి యుద్ధానికి దయార్హై నాడు. స్వదేశంలో ఎదిరించిన వారి నందరినీ నిర్దయగా నేలరాచి తొక్కాడు. ఇతర దేశాల్లో స్వపక్షాభివృద్ధిచేసి ఆదేశాలకే ద్రోహం తలపెట్టిన "పంచమాంగదళా"లను, మాయోపాయంతో ఏర్పరిచాడు.

తాను పొట్టనపెట్టుకో దలచుకున్న దేశాల నొక్కొక్కటే కబళింపుచేసి, "ప్రశాంత" విజయాలతో వాటిని నులిమి వేశాడు. ఆసిపోనిదంగున ఫలితం కలక్క బెదిరింపులు వ్యర్థమైతే సేనావాహినిని పనిలేసేవాడు.

సర్వసమగ్రయుద్ధం ఎలాచేయగా లో హిట్లర్ లోకానికి తెలిపాడు. అయిదేళ్ల ఏడునెలలపాటు లోపున దేశాలను తొక్కాడు. నగరాలను బాంబుదగ్ధం చేశాడు. యూదులను చీపురుకు తేలిక్గా ఏరేశాడు. సౌందర్యవిధానాన్ని చిత్రవధచేశాడు. కార్మికులను ప్రవాసంపంపాడు, బందీలను కోషపెట్టాడు. ఇదంతా ప్రతి నాగరిక సంప్రదాయానికీ, ధర్మదాక్షిణ్యాలకు విరుద్ధంగా చేశాడు. ఒకప్పుడు ఉత్తర సముద్రంలోని చిన్న లంక తన లోకాధిపత్యానికి అంతరాయమనిపించింది. అతడి వైరిఆశలు చెలరేగిన కొద్దీ అతణ్ణి అణగార్చవలెనని ప్రతిపక్షులు సంఘటించారు. ఈనాటికి ముక్తి కలిగింది. కాని యూరప్ ప్రజలకు ప్రజల మనస్సులకు హిట్లర్ చేసిన గాయపు అతడి చావుతోనే పోదు. చాలాకాలం పడునుంది. అతడి స్మరణచిహ్నాలు అతడిచేత నాశనమైన నగరాలు, కారాగృహాలవల్ల కాదులే హిట్లరు స్మృతిసాధనాలు.

హిట్లరు 1889 ఏప్రిల్ 20 న ఆస్ట్రియాలో బ్రానాలో పుట్టాడు. ఇతని తండ్రి సామాన్యుడు, సుంకాల శాఖలో పనిచేసేవాడు. చిన్నప్పుడే తండ్రీ తల్లీ పోగా 18 వ ఏట కలలు గంటూ ఉండేవాడు. స్నేహం చేసుకుంటం ఎలాగో తెలిసేదికాదు. చిత్రకారుడు కావలెనని మహా కోరుకునేవాడు. కాని ప్రజ్ఞ లేకపోయింది. కొంత సాధించటానికి సహనం లేదు.

వియన్నాలోను మ్యూనిక్‌లోను కొన్ని సంవత్సరాలు బతుకు వ్యర్థమనే నిరాశతో గడిపాడు. అప్పుడే కొన్ని నిశ్చయాత్మంగా తోచినవి. ప్రధానాశ్రయాలు అప్పుడు ఏర్పడినవే. ఎదుగా రాణించకున్న వారికి అవకాశాలు కలిగించే బలవత్తరమైన జాతీయరాజ్య ప్రతిష్ఠాపన చేయవలెననే ఆరాటం అక్కడే కలిగింది. కార్మికోద్యమాలూ, యూదులూ అంటే అప్పటికీ ద్వేషించేవాడు.

1914 యుద్ధం ప్రారంభమైనప్పుడు మోకరించి భగవంతునికి వందనం పెట్టానని హిట్లర్ స్వీయచరిత్రలో వ్రాసుకున్నాడు. అప్పుడతనికి జీవితం సార్థకం కాగలదనిపించింది. జర్మన్ సేనలో చేరాడు. ఉన్నతపదవి పొందాడు. రెండుసార్లు గాయపడ్డాడు. ఒకసారి గాస్ మూర్ఛ పొందాడు. జర్మనీ ఓడిపోగా తనకే స్వంతవిలయమనిపించింది. మళ్లీ మామూలు జీవితం తలపెట్టలేదు. జర్మనీ పునరుద్ధరణకు పాటుబడదలచాడు.

1919 లో హిట్లరు జర్మన్ కార్మిక పక్షంలో ఏడో సభ్యుడుగా చేరాడు. అతడి లోకప్రసిద్ధికి అది మొదటిచర్య. 1921 జులైలో నేషనల్ సోషలిస్టుపార్టీ అధ్యక్షుడుగా ఎన్నిక అయినాడు.

1923 నవంబరు 9 న మ్యూనిక్ తిరుగుబాటు నెగ్గలేదు. అందులో పాల్గొన్నాడని హిట్లరుకు 12 నెలల జైలుశిక్ష వేశారు.

లాండ్స్‌బర్గ్ కోటలో హిట్లరు తన స్వీయచరిత్ర విషయం ఆలోచించి తేల్చుకున్నాడు. ఆ ఏటి కాదేమి నేషనల్ సోషలిస్టుపార్టీ, హిట్లరూ బలవంతులు కాజొచ్చారు. 1933 జనవరి 18 న జర్మనీ అధ్యక్షుడు హిండెన్‌బర్గ్ హిట్లరు కోసం కబురంపాడు. వాన్‌పాపెన్ సలహాపైని హిట్లరును ఛాన్సెలరుగా నియమించాడు.

నాలుగు వారాల తర్వాత 'రక్తస్నానం' జరిగింది. ఆప్రసిద్ధ చర్యలో రైక్‌స్టాగ్ అగ్నికాండానంతరం హిట్లర్ శత్రువులనేకులను చంపివేయడమైంది. ఓనాటి రాత్రి తెల్లవారేసరికి జర్మనీలో దండనాధకానం మొదలైంది. బందిఖానా శిబిరాలు వెలిసినవి. గెస్టపో (గూఢచారిసంస్థ) ఏర్పడింది. యూదులహింస ఆరంభమైంది. హిట్లర్ లోకాన్ని గెల్చుకో మొదలుపెట్టాడు.

1934 ఆగస్టు 2-న హిండెన్‌బర్గ్ జర్మనీ అధ్యక్షుడు మరణించాడు. అపుడు హిట్లరు ఛాన్సెలరుపదవికి తోడుగా హిండెన్‌బర్గ్ స్థానం ఆక్రమించాడు. ప్రజాభిప్రాయం ఓటుద్వారా కనుక్కోగా నూటికి 89 మంది హిట్లరుకు అనుకూలురని తేలింది. మరి 17 రోజులకు హిట్లర్ నియంతయినాడు.

1936 లో రైన్‌లండును మళ్లీ జర్మనీకి స్వాధీనంచేసుకున్నాడు. ఈ యుద్ధంలో ఇదే మొదట జర్మనీ కోల్పోయిన ప్రాంతం. ఆపైన ఆస్ట్రియాను సాకంవల్ల [illegible] నిశ్చయించుకున్నాడు. బ్రిటిషు ప్రధాని చేంబర్లెయినును 1938 సెప్టెంబరులో మ్యూనిక్‌లో కలుసుకున్నాడు. ఆ సంవత్సరమే అక్టోబరులో సుడెటన్లండ్‌లో ప్రవేశించాడు. ఆపైన డాన్జిగ్ విషయమై పలుమకొని తలుచుకొని దాన్ని గురించి రుసరుసలాడిపోయి 1939 జులై వచ్చేసరికి డాన్జిగ్ విషయం మహా తీవ్ర ప్రశ్నగా తేలనున్నది.

నాజీజర్మనీ రష్యాతో సంధి చేసుకున్నాడు. ఒకరిపై ఒకరు దాడి చేయకూడని [illegible] 1939 సెప్టెంబరు 1 న తెల్లవారుతుండగా జర్మన్ సేనలు పోయి పోలండుపై విరుచుకుపడినవి. 3 తేదీన బ్రిటన్ ఫ్రాన్సులతో సమరం మొదలైంది. పోలండులో [illegible] 1940 ఏప్రిల్ 9 న కొల్లాడాడు. మే 10 న బెల్జియం హాలండులను ముట్టడించిపోయి ఫ్రాన్సుపై పడ్డాడు. ఈ పోరాటాల వల్ల జర్మన్ సైన్యానికి ఈనాటి యాంత్రికబలం ఎంత ఉన్నది, పంచమాంగదళం ఎంత అమోఘంగా పనిచేసిందీ వ్యక్తమైంది.

1940 జూన్ 21 న పరాజిత ఫ్రాన్సుకు హిట్లర్ విజేతగా షరతులు విధించాడు. 1918 లో జర్మనీని సంధి చేసుకొన్న కొంపైన్ అడవిలో అదే చోట అదే రైలుబండిలో హిట్లరు ఫ్రాన్సుకు షరతులు విధించాడు.

జర్మను సైన్యం అనుకున్న దానికన్న తొందరగా ఫ్రాన్సు పడిపోయింది. వెంటనే బ్రిటిషు దీవులను ముట్టడించటానికి సిద్ధమైలేదు. బ్రిటన్ కూడా అప్పుడు సిద్ధపడిలేదు. బ్రిటన్ ఆయుధబలం, విమానాలు ఎంతో పల్చగా ఉన్నవి, సైన్యాయుధాలు చాలావరకు డన్‌కర్క్ సంయానంలో పోయినవి.

హిట్లరుకి మొదటి దెబ్బ బ్రిటన్ యుద్ధంలో తగిలింది. విమానదాడుల్ల బ్రిటన్‌ను జయించవలెనుకున్నవాడు తీవ్రంగా ఓడాడు. బ్రిటన్‌పని దీర్ఘకాలాన పట్టిస్తానన్నాడు. అదే హిట్లరు అపజయం ప్రారంభం.

సులభ విజయాల్లో ఏ అంతరాయం కలిగినా ముప్పు అని హిట్లర్ గ్రహించాడు. రష్యా తటస్థంగా ఉండటం తనకు మంచిదనుకొని బాల్టిక్ దేశాలు, రుమేనియానుంచి బెస్సరాబియా బుకోవినా ప్రాంతాలు రష్యా కబళిస్తే ఊరుకున్నాడు. కాని పూర్వస్థానమైపోతే ఆర్థికంగాను సైనికంగాను హానికలుగుతుంది. అందు కని బాల్కన్ దండయాత్ర తలపెట్టుకొని గ్రీస్ పట్టుకున్న తర్వాత [illegible] రష్యాలు కలిసి కీలుపెట్టటం చేశాం అనుకున్నాడు. రుడాల్ఫ్ హెస్‌ను సంధాయకుగాని [illegible] కాలేదు.

1941 జూన్ 22 న పరిపూర్ణవాటిర రష్యా ప్రాంతంపైకి హిట్లర్ సేనలను విసరినప్పుడు శీఘ్రవిజయం ప్రాప్తిస్తుందని గట్టిగా నమ్ముకున్నాడు. [illegible] మాస్కో లెనిన్‌గ్రాడ్ ద్వారాలు చేరుకున్నాడు. సంకెక్షరాలు అయిపోయినట్లే నని హిట్లర్ ప్రచార ముఖ్యుడు డాక్టర్ గీబెల్స్ అక్టోబర్ 9 న చెప్పాడు. రెడ్ ఆర్మీ ఎన్నుపడించన్నాడు.

కాని మాస్కో ఎదుట రష్యన్లు జర్మన్ సేనలను నిలిపారు. ఇంతలో శీతకాలం వచ్చింది. జర్మన్లు చలికి తట్టుకోదగ్గ హంగుతోలేరు. రష్యన్లు సాగించిన మొదటి ఎదురు దాడిలోనే దక్షిణాన జర్మన్లను వెనక్కు కొట్టారు. డిసెంబరు 19 న హిట్లరు తన సర్వసేనాని వాన్ బ్రౌకిచ్‌ను తోసేసి స్వయంగా సర్వసైన్యాధిపత్యం వహించాడు.

ఏమైనప్పటికి రష్యాకే అనుకూలించింది.

1941 డిసెంబరు 7-న జపాను అమెరికాపై దండెత్తినప్పుడు హిట్లరు ఎంతో సంతోషపడ్డాడు. ఇక అమెరికన్ [illegible] లాభించేదిలేదని అమెరికా మీద యుద్ధం ప్రకటించాడు.

వేగిరం ఫలితం తేల్చవలెనని హిట్లర్ చివరి దఫాగా మూడు లక్ష్యాలతో స్టాలిన్‌గ్రాడ్ కేసి, కకసస్ కేసి, సూయజ్ కేసి విజృంభించాడు. అతడి పాంజర్ దళాలు కకజస్ పర్వతాలు దాటి బాకు నూనె బావులను చేరసించినవి కాని శక్యం కాలేదు. ఈ సమయంలో రోమెల్ అలెగ్జాండ్రియా చిటికెలో ఉండగా ఆగిపోవలసి వచ్చింది.

రష్యాలోని జర్మన్ సైన్యాలు దెబ్బతింటూ వెనక్కు వెనక్కు జర్మనీ

7 వ పేజీ చూడుడు

తొలి ప్రయత్నంలో నదీప్రవాహంలో కొట్టుకుపోతున్న మిత్ర పడవలు

రోయర్ నదిని దాటుతూవున్న అమెరికన్ సైనికులు



నాజీ హత్యా శిబిరాల ముష్కరత



జనరల్ పాటన్ బలగాలు ఈనెల 4-వ తేదీన గోథాకు ఉత్తరాన 8 మైళ్లలో గల ఓర్‌డ్రఫ్ అనే చోటగల నాజీల 'హత్యా శిబిరా'న్ని కనుగొన్నాయి.

ఈ శిబిరంలో ఎంతెంత ఘోరాలు జరుగుతాయో ఈఫొటోలోని దృశ్యాలు స్పష్టపరుస్తున్నాయి గమనించండి. ఇన్నాళ్లనుంచి మనం ఈ ఘోరాలను గురించి వినడం మాత్రమే తటస్థించింది. ఈ దృశ్యాలు 'ఉత్తమజాతి' అని చెప్పుకొనే జర్మన్లకు మానవజీవితం అంటే ఎంతనిర్లక్ష్యమో కళ్లకు కట్టినట్టు చూపుతున్నాయి.

ఈ శిబిరంలోకి వెళ్లేసరికి అమెరికన్లకు కనిపించిందేమిటి? చెకొస్లొవాకియా, రష్యా, బెల్జియం, ఫ్రెంచి దేశాలకు సంబంధించిన ఖైదీల శవాలు. ఏరు చాలా బలహీనులవడంవల్ల ఇక్కడ్నించి తీసుకుపోవడానికి వీలు లేక పోయింది కాబోలు వీరిని చంపేశారు. ఒక చావడలో 44 శవాలు బట్ట పాచా లేకుండా పడి ఉన్నాయి. వాటిపై సున్నం చల్లారు. విపరీతంగా బాది, ఒక శవంపై ఇంకొక శవాన్ని పేర్చి పెట్టారు. ఇదంతా నాజీల రాక్షసత్వానికి నిదర్శనం.

ఇంకా అక్కడ ఉన్న వారు చెప్పినదాన్నిబట్టి నాజీ రహస్య దళాలు మూడు నాలుగు వేల మంది ఖైదీలను చంపివేసినట్లు తెలిసింది. అమెరికన్లు అక్కడికి వెళ్లేముందే 70 మందిని చంపారు. 80 మంది దాపున ఉన్న అడవిలో దాక్కొని చావు తప్పించుకొన్నారు. శిబిరంలో ఉన్న వ్యాధులను గురించీ, చావులను గురించీ తప్పించుకొన్న వారు బహు భయంకరమైన వివరాలు తెల్పారు. దామాషాను దినానికి 150 మంది కాల్పులవల్లగాని, ఏ విధంగాగాని చచ్చిపోయేవారట. ఖైదీలకు నాజీలు రోజుకు ఒక్క రొట్టె ముక్కను ఇచ్చేవారట. వాళ్ళచేత కొండలను తొలిపించే వారట. వాళ్ళకు ఆపనిచేయడానికి సత్తువలేకుండా పోయినప్పుడు వాళ్లను తొలగించి మరి 150 మందిని ఆ పనిలో పెట్టే వారట. ఖైదీలను బలవంతంగా గడ్డీ గదామీదా పడుకోపెట్టే వారట. శిబిరంలోని జబ్బులకు ఇదే ప్రముఖ కారణంట.

ఈ పరిసరంలోనే ఇట్లాంటి శిబిరం ఇంకొకటుందని కూడా ఇక్కడ మిగిలిన వారివల్ల తెలిసింది.

అమెరికన్లు ఓర్‌డ్రఫ్‌లోని జర్మన్ ప్రముఖులను తీసుకొనిపోయి ఈ దురంతాలను చూపించారు. ఆ సందర్భంలో అమెరికన్ దళనాయకుడు జర్మన్లతో 'ఇందుకనే మాకూ మీకూ మైత్రి కుదరదు' అన్నాడు.

(U. S. O. W. I.)

అంతర్జాతీయ రాజకీయాలు

జర్మనీ మిత్రభేద తంత్ర విఫలత

మా ప్రత్యేక అంతర్జాతీయ విలేఖరి

రెండు మూడు రోజులు తేడాగా ముస్సోలినీ హిట్లరులు, ఒకరివెనుక ఒకరు, పరలోకగతులయ్యారు. ముస్సోలినీ మరణప్రక్రియ, ఇటలీలో ఫాసిస్టు వ్యతిరేక భావను ప్రాబల్యం పొందిందనే దానికి నిదర్శన దృష్టాంతము. జర్మనీలో మాత్రము హిట్లరు పోయినను నాజీ వ్యతిరేకభావము వ్యాప్తంలో వున్నట్లు బుజువు కన్పించుటలేదు. దీనినిబట్టి, ఇటలీలోని నియంతృత్వం, ప్రజాబాహుళ్యంమీద ఆధారపడి వుండలేదనిన్నీ, జర్మనీలో మాత్రం నాజీ నియంతృత్వం దేశీయుల అనుమతి ఆమోదములమీదనే నిలబడియున్నదనిన్నీ, ఊహించుటకు సావకాశములున్నది. ఈ దృష్ట్యా ఇటలీలోనూ, జర్మనీలోనూ మిత్రరాజ్యములవారు అవలంబించవలసిన విధానంలో తేడా అవసరమని తోచుచున్నది. దేశప్రభుత్వానికిమించిన దైవము లేడనే నమ్మకము, పారంపర్యంగా, జర్మనీలో ప్రబలంగా వుంటున్నది. తిరిగి, జర్మనులు ప్రపంచశాంతి భగ్నంచెయ్యకుండా వుండాలంటే, ఈ మూఢ విగ్రహారాధన మార్గంనుండి తప్పించే నూతన విద్యావిధానము జర్మనీలో నెలకొల్పవలసిన బాధ్యత మిత్రనాయకులది. ప్రజాసామాన్యమునకొక్క ఆర్థిక సాంఘికాభ్యుదయమే, రాజకీయ పరమావధి, అని జర్మనులు గ్రహించవలెను. ఇటలీలో పునరుద్ధరణ సమస్య ఇంత క్లిష్టముగా వుండకపోవచ్చును.

సంధిసూచనలు

హిమ్లరు ప్రతిపాదించిన సంధి బేరమును గురించి అమెరికా బ్రిటనులు రష్యాతో సంప్రదించినందుకు, ఫ్రాన్సు, వారివిధానము విమర్శించినదని తెలుస్తున్నది. లేన్ను, లేదితర అగ్రరాజ్యములవారు చిన్నచూపు చూస్తున్నారనే అనుమానము, ఫ్రాన్సును, బాధించుచున్నది. మొన్న తనసేనలు ఆక్రమించుకొన్న స్టుట్‌గార్డ్ నగరము ఫ్రాన్సు ఆక్రమణమునకు నిర్ణీతమైన జర్మను దేశ ప్రాంతములో లేకపోవుటవలన తన సైన్యాన్ని అక్కడనుంచి ఉపసంహరించవలసినదని కోరబడి, అట్లు చెయ్యటంలో, కొంచెం అయిష్టం కనపరచింది. ప్రస్తుతం రష్యనులచే ఆక్రమించబడ్డ ఆస్ట్రియా కూడా యుద్ధానంతరం, కొంతకాలం వరకు, జర్మనీవలెనే అగ్రరాజ్య చతుష్టయముగారి ఆక్రమణక్రింద వుండగలదని చేయబడిన ప్రకటన ఫ్రెంచివారి అసంతృప్తిని కొంతవరకు సమదాయించగలదు.

ఫ్రిస్కో సమావేశము

శాన్‌ఫ్రాన్సిస్కో సమావేశం, యథావిధిగా, జరుగుతూంది. ఫాసిస్టు సిద్ధాంతావలంబియై, మొన్న మొన్నటివరకు అక్షరాజ్యములవారిపట్ల సానుభూతి చూపిస్తూ వచ్చిన ఆర్జంటీను దేశమునకు శాన్‌ఫ్రాన్సిస్కో సమావేశంలో ప్రాతినిధ్యం ఇయ్యవలసినదనే, అమెరికను ప్రతిపాదన, మోలటోవ్ ఖండించినాడు. కాని, ఆ ప్రతిపాదన సభవారిచే అంగీకరింపబడినది. జర్మనీతో ఘోరంగా యుద్ధంచేసిన పోలండుకు ప్రాతినిధ్యం లేకపోయినప్పుడు అక్షపక్షానుకూలభావం ప్రదర్శించిన ఆర్జంటీనుకీ ఈ సమావేశంలో ప్రాతినిధ్యమెందుకని మోలటోవ్ నిష్కర్షగా ప్రశ్నించినాడు. పోలండులో నూతన ప్రభుత్వ నిర్మాణము త్వరలో కాగలదనే ఆశ కల్పించే సూచనలు ఈ వారపు మొదటి వార్తలలో కన్పించినవి. ఎట్లయినా, ఈ

7 వ పేజీ చూడుడు.

వేవెలుకు బహిరంగలేఖ



లండన్, మే 3: వామపక్ష పత్రికయగు ట్రిబ్యూన్‌లో శ్రీహర్ షేల్ కారుగారు వేవెల్ ప్రభువుకు ఈ క్రింది విధముగా లేఖ వ్రాయుచున్నారు: 18 మాసములనుండి మీరు భారతదేశ పరిపాలనాధికారమును వహించుచుంటిరి. ఈ కాలములో ప్రపంచమున ననేక గొప్పమార్పులు జరిగినవి. మీరు అధికారము స్వీకరించినప్పుడు తేల్చిన ఆశలు మీ 18 మాసముల పరిపాలనవల్ల నెరవేరినవా? ఇదివరకటికంటె యిప్పుడు ప్రజల ఆకలి మంట తగ్గినదా? ప్రజల బాధలు తగ్గినవా? పౌరసత్వ హక్కులు హెచ్చినవా? భారత దేశం విషయమున బ్రిటిషువారి ఉద్దేశ్యములలో విశ్వాసము హెచ్చినదా? భారత ప్రజలకు మాననీయులును, విశ్వాసపాత్రులును అగు నాయకులను, పండిత నెహ్రూ సర్దార్ పటేలు మున్నగువారి ననేకులను మీరు చెరసాలలో బంధించితిరి. వారిని విడుదలచేయ నిరాకరించితిరి. వారు సెలవిచ్చినట్లు బ్రిటిష్ పరిపాలన మిస్సను బహిష్కరముగాలేదని చెప్పవలెనని మీ ఉద్దేశ్యమా? 1942 సం|| లో కోరియుంటిన స్వాతంత్ర్యమును యిప్పుడు కోరుటలేదని వారు చెప్పవలెనని మీ ఆశయమా?

కలకత్తాలో అంటు వ్యాధులను గూర్చియు, మలబారులో క్షామములను గూర్చియు ప్రస్తావించుచు షేల్ కారు గారిట్లు చెప్పుచున్నారు: భారతదేశము నందలి బ్రిటిష్ పరిపాలనలో కల లోపము వ్యక్తులకు సద్భావము సుహృద్భావము లేకపోవుట కాదని మీరు నమ్మట లేదా? సామ్రాజ్యతత్వము స్వాభావసిద్ధముగా బాధాకరమైనదని మీరు నమ్మటలేదా? భారతదేశ దుర్దశ, భారతీయుల హృదయములను ఆవేశించియున్న ద్వేషభావము, 300 సంవత్సరముల పరిపాలన ఫలితములై యున్నవి. ఒకవ్యక్తి సుహృద్భావమువల్ల యివి రెన్నటికిని తొలగజాలవు. ఇప్పటి విధానం పూర్తిగా ఓడిపోయినదని భావించుచున్నాను. మీ రాయబారము విఫలమైనదని వార్తలవల్ల తెలియవచ్చుచున్నది. మరల [illegible] భారతీయుల ఆగ్రహావేశమును [illegible] అప్పుడు జరుగవలసిందేమి?"

చేకాగితం పరిశ్రమ

కాగితములమీద వ్రాసెడి తెలివితేటలు ఇటీవల మనదేశ మునకు ఇతరదేశీయుల వైన చైనా వారివలన కలిగినది. కాగితములు చేతితో చేయను చైనావారు నేర్చి తయారుచేసి, మన దేశమునకు తెచ్చి అమ్మి, నాగరకద్రవ్యములను వారికి బదులు తీసుకపోయెడివారట. అంతకు పూర్వము, మనవారు తాటిపత్రములమీదను, రాగిరాతలు ములు, తాటియాకులు, భూర్జపత్రముల పైననూ వ్రాసెడివారు.

టర్కీవారు చైనాలో కలహించి వారిని ఖైదీలుగా పట్టుకొనిపోయి, వారివలన టర్కీవారు చేకాగిత పరిశ్రమలను పెట్టించి నేర్చుకొన్నారు. టర్కీనుండి కాగిత పరిశ్రమ దేశమంతా వ్యాపించినది. 12-వ శతాబ్దమున టర్కీ యూరపునకు నేర్పినది.

యూరపులో "సామర్కండు"లో క్రీ. శ. 701 లో ప్రవేశించింది. తరువాత హాలెండు, స్విట్జర్లాండు, ఇంగ్లాండు జర్మనీల కెగబ్రాకినది.

మొదట చేకాగిత పరిశ్రమ అమెరికాలో 1690 సం॥ లో ప్రారంభమయినది. ఇంగ్లాండులో 1801 సం॥ వరకూ చేకాగితములే ప్రసిద్ధి కెక్కియుండినవి. 1810 సం॥ వరకూ మన దేశమునకు కావలసిన కాగితములను చేతితోనే చేసి, చైనావారు పంపెడివారట.

10 వ శతాబ్దమున గజనీమహమ్మదుగారు, హిందూదేశముపై దాడివెడలిన సమయంలో, చేకాగిత పరిశ్రమను తనతో పాటు హిందూదేశమునకు తెచ్చెను. హిందూదేశములో మొదట కాశ్మీరమును తరువాత పంజాబులో "సియాల్‌కోటు"లో మహమ్మదుగారు నెలకొల్పినారు.

మొదట మన ఆంధ్రదేశమునకు మహమ్మదీయులు రాగా కడప, అనంతపురం, బళ్ళారి, కృష్ణాజిల్లాలలో చేకాగిత పరిశ్రమ పెట్టినట్లున్నది. కడపకు సమీపమున కాగితాలపెంట అను చోటికి పూర్వము కాగితములు చేయుటచే, దాని కాపేరు వచ్చియుండవచ్చును. వ్యాయుద్దీ, కొండపల్లి అనుచోట్ల ఇప్పటికీ ఈ పరిశ్రమలు పూర్వముండినట్లు గుర్తులున్నవి.

ఆంగ్లప్రభుత్వము రాగానే శ్రీ స్వాతి పుత్తుగారు ఆంధ్రదేశమునకు మంత్రిగావున్న కాలంలో, హిందూదేశమునకు కావలసిన కాగితం యూరపు, బ్రిటనునుండి వచ్చే యంత్రకాగితమునకే కావలెనను ఉత్తర్వులు జారీచేయుటచే, హిందూదేశములోని చేకాగిత పరిశ్రమలు నశించినవి.

కాని మహాత్ములు, నాయకులు అప్పటికీ చిట్టా ఆవర్జాలకుగాను, చేకాగితములనే వాడుటచే, అక్కడక్కడ చేకాగిత పరిశ్రమలు నిలిచియున్నవి. ఈ మధ్య కాంగ్రెసువారు చేతిపనులకు ప్రాముఖ్యతనిచ్చి పోషించుచూ, వార్ధా, రాజమండ్రి, గుంటూరు, కోనంబాకం, తిరుచెంగోడు అనుచోట్ల హరిజనపరిశ్రమల కేంద్రములు పెట్టి వానిలో చేకాగితము చేయుట నేర్పుచుండిరి. ఇంతలోనే, ఈ మహాసంగ్రామము రావడం, మిల్లుకాగితములు, విదేశములనుండి విరివిగా రాకపోవడంవల్ల, అన్ని పరిశ్రమలతో, కాగిత పరిశ్రమను కూడా వృద్ధిచేయవలెనని శ్రీ మదరాసు గవర్నమెంటువారు అనేక ప్రయత్నములు చేసి, యంత్రములు విదేశములనుండి రావలెను గనుక, రాకపోకల అసౌకర్యముచే, చేకాగిత పరిశ్రమను స్థాపించుచూ, ఈ కాగిత కరువుబాధను తీర్చ జూచినారు. అందులకుగాను మేపురు, మలిస్తు నియమించి, కడప, గాజులపల్లె, బెజవాడ అనుచోట్ల [illegible] చేకాగితములు [illegible] పెద్ద పెట్టుబడితో మంచి పనివారలతో ప్రారంభించినారు.

[illegible] విరివిగా దొరికే మన దేశములో కాగిత యంత్రములుగాని, చేకాగిత పరిశ్రమలుగాని లేకపోయి, ఈ కాగితముల కరువు వచ్చినందుకు మన బుద్ధిహీనతకు. ఇతర దేశములపై నాధారపడి మనవారు చేతిపనులను ప్రోత్సహించక, తమ ధనమునకూ, తమ బుద్ధికి [illegible]. ఇప్పుడు కాగితం 1 జనవరి అంటే [illegible] సరిగా కొంటున్నాము. చేకాగితములు మిల్లు కాగితములంత వాడుకలోకి రావచ్చు, దానికి, పనివారలకు ప్రజల ప్రోత్సాహం, గవర్నమెంటు సహాయం, లేక ఆ మొదు కాగితములు [illegible]. చేకాగితములంటే చులకనగా చూడుట లేదు. విదేశములలో చేతితో చేసెడి కాగితములే. బొమ్మలు, నోట్లు, ముఖ్యగ్రంథములు మొదలగునవి అచ్చు వేయుచున్నారు.

మదరాసు గవర్నమెంటువారు ఒక రీసెర్చి డిపార్టుమెంటు పెట్టి అందు మూలముగా చిన్న చిన్న యంత్రములుచేయవలెనని కొంత యత్నించుచున్నారు. [illegible]

చేతిపని పరిశ్రమను ప్రోత్సహించవలెనన్న, మనము చేకాగితమునకు [illegible] హిందూదేశములోని చేకాగిత పరిశ్రమ [illegible] పూర్వమువలె [illegible]. అందుకుగాను గవర్నమెంటువారు, ప్రజలు, ప్రోత్సాహం, సహాయం, సహాయం కావలెను.

సరియైన యంత్రములు లేవు? నార పదార్థములను కత్తిరించుటకు, ఘనీకట్టి టకు గుజ్జును చేయుటకు, కాగితం తీయుటకు ఆరవేయుటకు, నొక్కుటకు, మెరుపు చేయుటకు, అట్టి యంత్రములు వున్నవి. కాని అవి చాలా పురాతనపద్ధతులలోనివి. అభివృద్ధిచేసి వాని రావు. విదేశములలో దొరికేలాగా చౌక ధరలకు లభించేలా, ఆ శాఖలకు శ్రీ గవర్నమెంటువారువుత్తర్వు చేయవలెను. ఎన్ని మిల్లులవలన కాగితం దొరకుటకై వచ్చినా, చేకాగితం మంచిగా దొరకునట్లైతే, వాటి మర్యాద వాటి కుంటుంది. ఇన్ని సదుపాయములున్నా, పెద్దల సహాయం తగ్గినదా?

చేకాగిత పరిశ్రమ అన్ని చోట్లలోను పెట్టరాదు. దానికి ముఖ్య అవసరములైన కారణములు ఉన్నవి:

1. నీటివసతి
2. ముడిపదార్థములు
3. పనివారు
4. మంచిగ్రామము
5. మంచి పెట్టుబడిదారు
6. నాణ్యమైన కాగితం చేయుట
7. అంచనా
8. మిల్లుకాగితంకన్నా చేకాగితం ఎన్నివిధాల పైచెయ్యి.

(శ్రీ కె. యె. జె. దేవరాజు)

1. నీటివసతి

కాగిత పరిశ్రమకు నీళ్లే ముఖ్యము. నీటివసతి వున్నచోట్లనే, ఈ పరిశ్రమ పెట్ట వలెను. పనియంతయూ నీటితో నిండి యుండును. నీటివసతిలేక చేకాగితపరిశ్రమలు పడిపోతున్నవి. అందులో, బెజవాడ, గాజులపల్లె, నందిగామ చేకాగిత పరిశ్రమలు పడిపోట్లు ఇంతింత గాను.

2. ముడిపదార్థములు

ఈ చేకాగితమునకు కావలసిన ముడి పదార్థము లేక నారపదార్థము అన్ని చోట్ల దొరకదు. అయితే చౌకగా, విరివిగా ఏ చోట్లలో దొరకుచున్నదో ఆ చోట్లలో ఈ పరిశ్రమలు పెట్టవలెను. పట్టణాలు, కూడా ముఖ్య అవసరము. అట్టివి పనులకు గాను, సులభముగా, దొరికే అవి యున్న పల్లెటూళ్ళే ఈ పరిశ్రమకు అనుకూలము. అవసరమైన నారపదార్థములు:- 1. వరిగడ్డి, 2. కిత్తినార, 3. జనుము, తుంగ, 4. బొదగడ్డి, 5. నర్జేపేలికలు, 6. అరటిపట్టలు, 7 ఎనుగు ఇట్టెలి. అవి సులాభముగాను, రాయలసీమలోను, ఉత్తర జిల్లాలలోను, అడవి జిల్లాలలోను దొరకుచున్నవి. రాయలసీమ చేకాగితమునకు ముఖ్యకేంద్రమగునవచ్చు. గోనె, కట్టలు, కూలీలు విరివిగాను చౌకగాను దొరకును. రాయలసీమలోని గొడగడ్డిని, అనవసరంగా అవిదిసాయిపారు తగులబెట్టుచున్నారు. అట్టి దానిని మనము కాగితములుగాను, అట్టలుగాను చేయవచ్చు.

3. పనివారు

పట్టుదల, దేశక్షేమము. [illegible] పనివారు కావలెను. ప్రస్తుతము అన్ని పరిశ్రమలకన్నా, చేకాగిత పరిశ్రమలో మంచి శిక్షణ [illegible] ఒక కేంద్రమేర్పరచి, వారికి మంచి శిక్షణ యివ్వవలెను. కొందరిని మంచిమంచి చేకాగిత పరిశ్రమలకు పంపి బాగుగా నేర్ప వలెను. విదేశపద్ధతులు, క్రొత్త పద్ధతులలో నేర్చుకొనుటకు విదేశములకు కొందరిని గవర్నమెంటు పంపవలెను. వారు తిరిగి వచ్చి మంచిపరిశ్రమలు [illegible] హిందూ [illegible] జిల్లాలలోని [illegible] కొన్ని పాఠశాలలు పెట్టి, కొంత తెలివితేటలు గలవారిని విదేశములకు పంప వలెను.

4. మంచి గ్రామము

చేకాగిత పరిశ్రమకు, వర్తకము, రాక పోకలకు అనుకూలమైన, మంచి నీటి వసతి, నారపదార్థములు చౌకగా దొరకుట, కూలీలు చౌకగాదొరకుట వున్నప్పుడు, ఇతర పరిశ్రమలవలెనే ఈ పరిశ్రమలు వుంచవలెను. హిందూదేశములోనైనా సరే,

ప్రతిమాదుమూల ప్రాంతాన్నిగాలించి నాజీసేనలను తమదేశంనుంచి తరిమివేసిన బెల్జియ దేశభక్తదళసభ్యులు. వెనుకపక్కన కనబడుతున్నది హానిరెంపీ అనే బెల్జియంపట్టణంలో టౌనుహాలు.

[illegible] ఈ పరిశ్రమ బాగా చేయుచున్నారని చెప్పుచున్నారు. హోటలు, ప్యాక్టీలు గ్రామములలో ఈ చేకాగిత పరిశ్రమ [illegible].

5. మంచి పెట్టుబడిదారు

[illegible] ఏ పరిశ్రమైనా కొంతవరకు, గుండెధైర్యము, సౌకర్యములు చూచుకొనకనే, పరిశ్రమలు పెట్టి, నాటికి కావలసిన, మార్కెటును చేసుకొనలేక త్వరలో నిరుత్సాహపడిపోతున్నారు. గనుకున్ననూ సహాయముతోను, వర్తక విషయములలో మెలగి, శ్రమకోర్చెడి పెట్టుబడిదారై యుండవలెను.

6. నాణ్యమైన కాగితం

చేకాగితము మిల్లు కాగితమంత నునుపు వల లేదనుట నిజము. కావలసిన నూర్పు యంత్రసహాయం కావలెను. గుజ్జును అతి కొత్తగాను తయారుచేసి, బాగుగా శుభ్రపర్చి, బ్లీచింగు పౌడరు పూసి పూర్తిగాచేసి, గజ్జు, "హైపో" అను రసాయనమునుమాని, సట్టిగా నిరించియున్న మంచివరకు జల్లెడలో, నేర్పరులైన పనివారలతో, పూర్తిగా వేసెడి మందులు సక్రమగా వేసి, కాగితము సమానమైన మందమువచ్చుటకు జల్లెడను బాగుగా కదలించి తీయవలెను. అట్టి కాగితములు బాగుగా నునుపు చేసిన మిల్లు కాగితముకన్నా, నాణ్యము పరిచిందుకొనవచ్చు. నట్టి [illegible] చేయుటకు మంచి బరువైనయంత్రము అవసరము. పురాతనపద్ధతులు మాని నూతన పద్ధతుల ప్రకారం చేయవలెను. అట్టి విషయములు క్రింద వివరించియున్నాను.

7 అంచనా

1.	గుజ్జుచేయు యంత్రము	రు. 3000
2.	నొక్కెడి యంత్రము	2000
3.	నునుపుచేయు యంత్రము	2000
4.	కావలసిన ఇతర పనిముట్లు	1000
5.	సాధారణ వసతిగల ఇల్లు	2000
6.	మందులు	3000
7.	ముడిపదార్థములు, కట్టెలు	3000
8.	కూలీలు జీతములు	5000
9.	ఇతర ఖర్చులు	1000
		రూ 25,000

8. చేకాగితము, మిల్లుకాగితము కన్నా పయిచెయ్యి

[illegible] మిల్లు కాగితముకన్నా చేకాగితము నట్టి [illegible] అతివేగముగా [illegible] కాగిత మును [illegible]. చేకాగిత ముక్కలు, [illegible] కదలించుచూ [illegible]. అట్టి కదలిక మిల్లు కాగితమున కుండదు. [illegible] కాగితము. కాన మిల్లు కాగితముకన్నా చేకాగితము గట్టి. నీటి [illegible] విషయం చూస్తే మిల్లులో అతివేగంగా పోయే ఆ గుజ్జునకు జల్లెడపై యున్న అణువులు నీటిచుక్కలు సరిగా పడవు. చేకాగితములో చక్కగా కనబడు చున్నవి. జల్లెడపై నిలచియున్న తడి గుజ్జు [illegible] ఇటూ కదలించుచూ [illegible] నీటి సుక్కలు బాగుగా చేకాగితమునకు వచ్చు చున్నవి. [illegible] విషయం చూస్తే మిల్లులో [illegible] అతివేగంగా పాసే గుజ్జునకు [illegible] సరిగా ఇవ్వక, [illegible] కొన్ని కాగితములు వస్తూ చున్నవి. చేకాగితం [illegible] మంచి [illegible] గట్టికాగితములు వచ్చుచున్నవి. ఈ విధాన చూస్తే [illegible] చేకాగితం నట్టి [illegible], మనమనలో పైచెయ్యి అనవచ్చు.

యుద్ధానంతరమున నాటగతి

[illegible] జరిగెడి ఈ చేకాగిత పరిశ్రమ [illegible] కాగితం కంట్రోలు వదలి వేసే దేశీయ కాగితములు వచ్చినచో ఈ చేకాగితములు మెంబను [illegible]. [illegible] గవర్నమెంటువారు తీసుకొనవలెను. చేకాగిత పరిశ్రమలు, పని వాండ్లు, కూలీలు, రయంతెంత పెట్టుబడి పెట్టి పరిశ్రమలు పెట్టినను [illegible] అనంతనా గవర్నమెంటు తీసుకొని, [illegible] ఏర్పాట్లు చేసి ఈ చేకాగిత పరిశ్రమను కూడా పోషించక పోతే పనివారలు, పరిశ్రమలు, అల్లరయి పోతారు. మళ్లీ ఇట్లాంటి కరువువస్తే మనకు చేకాగితములు చేసుకొనుటకైనా వీలుండదు. యంత్రములు ఇంతలో హిందూదేశములో పెట్టుటకు కాదు. రొలా లేనన్నా కొన్ని సంవత్సరములు పట్టును.

ఒకవేళ యంత్రములు వచ్చినా ఎప్పటికైనా చేతిపనులతో పనిపడకతప్పదు. ఇలాంటి కరువువస్తుందని ఎవరూ తలంచలేదు. ఒకవేళ మనకు కావలసిన కాగితం విదేశములనుంచి రావచ్చు. అట్లు మన దేశములో నేర్పరులైన పనివారి, చేతులునకు పెట్టుబడిదారుల ఉత్సాహం ధూపుమాపు వేరేవాని కాగితం సేవనం దేనికి? అందులకై గవర్నమెంటు అతిజాగ్రత్తయైన యేర్పాట్లు చేయవలెను. హిందూదేశములో యంత్రములలోనూ, చేతితోనూ తయారయ్యే దేనియూ, కాబోయే దియూ కాగితం, లెక్కవేస్తే, మిగతా యెంత కాగితం హిందూదేశములో అవసరమున్నదో చూసి, ఆ అధనపు కాగితమును, విదేశములనుండి తెప్పించుకొనవచ్చు. అట్టి పద్ధతి గవర్నమెంటు పెట్టినాలు. అప్పుడే చేకాగితములకు ప్రాముఖ్యము, అమ్మకము నకు మార్గము యేర్పడును. యుద్ధానంతరం మంచి సదుపాయములు పెట్టి మంచిరకపు కాగితములు చేతితోనే చేసుకొనవచ్చు. దీనికన్నిటికి మంచి పనివారలు కావలెను. ప్రస్తుతం వున్న కొద్ది పనివారలకు ఇంకా మంచి శిక్షణకు ఒక కేంద్రములో, మంచి నేర్పరులనూ, విదేశపద్ధతులనూ తెలిసిన గొప్పవారివలన శిక్షణ ఇచ్చి తిరిగి వారి వలన మంచిపనులు చేయించుకొంటేనే తప్ప ఈ చేకాగితం పైకిరాదు. వీలైతే కొందరిని విదేశములకు పంపి ఇంకా గొప్ప పని నేర్చుకొనవచ్చు వారివలెను. 25 వేల రూపాయలతో తాలూకాకు ఒక పరిశ్రమ పెట్టిన, ఆ ఆ తాలూకా తనకు కావలసిన కాగితం చేతితో తయారుచేసి, దేశము కోరుకుంటుంది. ఆ ఆ తాలూకాలో వృధాగాపోయిడే ముడిపదార్థములు కాగితములుగా మారును.

యుద్ధానంతరం, అన్నియు చౌక ధరలకు లభించును. అప్పుడు చేకాగితము చౌకగా అమ్మవచ్చు. ఇంతలోనే మంచి యంత్రములూ, మంచి పనివారూ, మంచి పరిశ్రమలూ ఏర్పాటైతే మిల్లు కాగితముల కన్నా చేకాగితములకే ప్రాముఖ్యమిచ్చు వచ్చును. కాగితపు కంట్రోలు గావించి ఈ చేకాగితములకూ, అధికారమిచ్చి లైసెన్సులు కొన్ని ప్రతిష్ఠితులైన చేకాగిత సంస్థలకు కాగితము నిర్ణయం చేసిన, తప్పక సరిగా కొంటారు. అమ్మకము యొక్క పైటే ఉండదో అప్పుడే మంచి శ్రద్ధతో చేకాగితములు రకములవారీగా తయారౌను. అప్పుడు విదేశపు కాగితములనైనను ఆశించను. ఇక నెన్నటికీ ఈలాంటి కరువురాదు. చేకాగితములు పనివారు, పరిశ్రమలకు మెరుగు వచ్చును.

మదరాసు రేడియో

మే 8 మంగళవారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8-30 సా॥ 5.30 ఏ. పట్టమ్మాళ్. మ॥ 2-10 కే. సుల్తాన్ మొహిదీన్. మ॥ 2-30 లీలాకోసాలింద్, మ॥ 3.0; సా॥ 4-30 టి. శ్రీనివాసన్ సా॥ 7.15 పి. లీలా శివరావు(సితార్) రా॥ 8.0 టి. రాజగోపాలశర్మ. రా॥ 10.0 తిల్లానా.

మదరాసు 2. ఉ॥ 7-40; మ॥ 2-5 తెలుగులో వార్తలు. సా॥ 6.50 రంగస్థలం కార్యక్రమం. 7.15 గ్రామీయులకై తెలుగులో ప్రసారం.

* * *

తిరుచినాపల్లి రేడియో

సా॥ 5.0 కే. ఏ. దావూద్. 6.0 కే. ఏ. రామానాథయ్యర్. రా॥ 8.0 మదరాసులోవలె. రా॥ 10.0 వార్తలు.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, లిమిటెడ్.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచి [illegible] సర్ హోమీ మోదీగారు ఉదయపూర్ సంస్థానాధిపతి మహారాజా సజ్జన్ సింగ్ గారిచే ఏప్రిల్ 16-వ తేదీన తెరువబడినది. ఈ సందర్భమున మాన్యుడు యఫ్. ఇ. దూసరుగారు కీలకు [illegible] పెట్టుబడితో, దేశీయుల గౌరవమున్న మన మొదటిదకపు బ్యాంకు ఒకటి ఉండవలెనను ప్రమాణంకొరకు ధనికులు సెంట్రల్ బ్యాంకు స్థాపించబడినదనియూ, నేడు ఇంపీరియల్ బ్యాంకు మినహా, భారత దేశపు జాయింటు స్టాకు బ్యాంకులలో సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అన్ని విషయములందు ప్రథమస్థానమాక్రమించియున్నదనియూ, దేశమంతటను ఇప్పుడీబ్యాంకుకు 275 పైబడిన బ్రాంచీలు, సబ్ ఆఫీసులు, పే ఆఫీసులు ఉన్నవనియు తెల్పిరి.

ఛోటా ఉదయపూర్ మహారాజాగారు తమ సంస్థానములో పేరుపొందిన, ఒక బ్యాంకు బ్రాంచి స్థాపింపవలెనని కొంత కాలము నుంచి కామించుచుంటిమనియూ, సెంట్రల్ బ్యాంకువారిచే వారి బ్రాంచిని స్థాపింపజేయ గలిగినందుకు సంతోషించుచుంటిమనియు, సెంట్రల్ బ్యాంకు ఇచ్చు సౌకర్యములు సంస్థానమున వ్యాపార పరిశ్రమల అభివృద్ధిని తప్పనుగ ఇనుమడింపజేయగలవనియు తెల్పిరి.

వారఫలాలు

శ్రీ రావినూతల ఆంజనేయులు

[లగ్నఫలములను జన్మలగ్న, చంద్ర (గోచార) లగ్నముల ననుసరించి గ్రహించవచ్చును. దశాభుక్తుల ననుసరించి ఫలితము చూడవలెను గాన పరమప్రమాణముగ నెంచరాదు.]

మే 7-వ తేదీ మొదలు
మేనెల 13-వ తేదీ వరకు

గ్రహస్థితి

రవి (మేషం). కుజ మ్రుఢలు (మీనం) బుధుడు (మీనం 10 నుండి మేషం). గురువు (సింహం). శని, రాహువులు (మిథునం). చంద్రుడు (వంథ, మీన, మేష, వృషభాల్లో, 8 రవి గురు (కోణస్థితి).

ధరలు

ప్రత్తి (జరిల్లా) నూలు వస్త్రాలు

స్పెక్యులేషన్ ప్రోత్సాహకరముకాదు. 10 నుండి జరిల్లాలో హెచ్చు తక్కువల (fluctuations) తీవ్రత క్రమేణా తగ్గును. నూలువస్త్రాలు నిలచియుంటవి.

వెండి - బంగారాలు

చలామణీ 7, 8 స్వల్పప్రోత్సాహమును పొంది రేటులన కొంతతగ్గి మరల 10 నుండి క్రమేణా కొంత హెచ్చును.

వాటాలు

చలామణీ ప్రోత్సాహముకాదు.

...

సంపు. సోదరులతో తీవ్రమైన వాదోపవాదాలు కలుగవచ్చు. కండ్లు మంటగా ఉండటం వసిచేసేయమయంలో ప్రమాదం తప్పటం ఏర్పడును.

కన్య (ఉత్తర 2, 3, 4 పాదాలు హస్త, చిత్త 1, 2 పాదాలు)

ఈవారంలో పరిస్థితులు క్రిందటివారం కన్న కొంచెం మేలుగనే ఉంటవి. కార్యసిద్ధికి ఆప్తమిత్రుని సహాయం అవసరం. అకారణంగా మనసులో సందేహాలు ఏర్పడునవి. కుటుంబఆర్థికపరిస్థితుల్లో మార్పు లేమీ యుండవు. ప్రయాణం, వ్రాతలు, నూతనయత్నం 7, 8, 9 ల్లో మంచిఫలితం ఇవ్వగలవు.

తుల (చిత్త 3,4 పాదాలు, స్వాతి విశాఖ 1, 2, 3 పాదాలు)

ఇది మీకు మంచిసమయం కనుక అన్ని చిక్కులూ సర్దుకొని తలపెట్టిన ప్రయత్నాల్లో ముందుకు పోగలుగుతారు. ప్రయాణ వ్రాతల ముగింపులకూ, వేలంపులకు, కార్యక్రమంలో ఉంచి సాధించడానికి, మీ ఆశయఫలాన్ని పొందడానికి 8, 9, 10, 11 తేదీలు బాగా ఉన్నవి.. త్వరపడి అవకాశాన్ని వినియోగించుకోండి.

వృశ్చికం (విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

ఈవారం బంధు మిత్రులను కలియుటంలో, విలాస విహారాలలో కాలం గడుస్తుంది. దర్జాకై విపరీత ధన వ్యయం చేస్తారు. అడిగితే లేదనేవారు ఉండరు.

...

ఫుడ్ హెడ్ నివేదిక

...

వార్తావళి

...

మాచ్‌ఖండు ప్రాజక్టు

...

జర్మనీ తంత్రం

...

ఇటలీలో సేనా సమేతంగా మిత్రమండలికి లొంగిపోయిన జర్మన్ సేనాని ఫాన్ వటింగాఫ్.

వచ్చును. బోర్నియోలోనూ, మిండనావోలోనూ, ఓకినావాలోనూ, దినదినము మిత్రసైన్యములు కొత్తకొత్త స్థావరములను ఆక్రమించుకొనుచున్నవి. జపాను నడిగడ్డపైని యుద్ధపారిశ్రామిక కేంద్రములు విధ్వంసకర్షణకు నుతియగుచున్నవి.

అడాల్ఫ్ హిట్లర్

5 వ పేజీ తరువాయి

అంచులకు పోసాగినవి. ఆఫ్రికాలో రోమెలూ, రోమెల్ వశమూ వెనక్కు పరిగెత్తక తప్పిందికాదు. మిత్రసేనలు ఇటలీని చుట్టివేంచి మసోలినీ దళాలను జర్మనుల సాయపడుతున్నా విజృంభించసాగినవి.

1943 లో జర్మన్ విమానబలమున్నా పడిపోసాగినది. హిట్లర్ సేనలు తూర్పున వెనక్కు వెనక్కు మరింత వెనక్కు వేగం వచ్చేస్తూండగా, పడమటినుంచి వచ్చే మిత్ర దండయాత్రకు జర్మన్ సైన్యాధిపత్యం కాచుకున్నది.

...

బర్మా యుద్ధం

...

నేతాజీ - జిన్నా
జనాబ్ జిన్నా జీవిత చరిత్ర

...

భారత పరిశ్రమలకు రానున్న ప్రమాదము

శ్రీ మను సుబేదారు

అహ్మదాబాదు గుండాలీ గార్, కొండెవారి [illegible] లాడవలేని ఈ గోచాలలో యుద్ధానంతర పరిశ్రమల భవిష్యత్తును గురించి వ్రాయ్యాల చేయాలం చింతగా కనపడుతాను. గత సంగ్రామానంతరం పండు కొన్ని ఫ్యాక్టరీలు మూయబడితే, కొన్ని పండిలు దివాలాతీనవి. దద్వారా అనేకమంది బాగా కష్టపడ్డారు. ఇదేగతి ఈ యుద్ధం తరువాత అదే క్రమములో ప్రారంభమైనట్లున్నది. న్యూ[illegible] తీసికొని ఏదో చేయవలెన్ను, యుద్ధం ముగిసిన కొద్దిరోజులకే నిరర్థకమైన ఉత్పత్తి గలవా ఫ్యాక్టరీలు దాదాపు రెండువేలకు పైగా ఆగిపోవలసిన వారయితను. బిలిపి పెట్టిన పెట్టుబడి మొత్తములో చాలిస్తే లిక్విడేషను విలువ చాలా తక్కువగా ఉంటుంది. వీటిలో పనిచేసేవారు వందలాది మరొక వ్యాపకం చూచుకోవలసి యుం టుంది. ఇవన్నీ నిశ్చయపరచిన కొన్ని కీలు అప్పటికి ఏదే అందుబాటులో ఉంటే అస్పష్టతలో చేరవలసి యుం టుంది.

ఈ క్రమము అపుడే ఆరంభమైనది. జాగ్రత్తపడనే కారణంచేత దేశమొత్తం మీద 60 మిల్లులు రోలింగు మిల్లులను ఆపి యున్నారు. ఇలా జాగ్రత్త పడని రవాణా సౌకర్యము లేనివి మన్నంతవరంగా పని అపి వేయను వల్ల దేశంలో నిత్యోపయోగ్యాలకు కావలసిన అనేక వస్తువుల లోపం ఏర్పడి నది. దీన్ని పూర్తిచేసుకొని విదేశాల నుండి దిగుమతులను చేయడానికి పూనారులు చేస్తున్నారు. జాగ్రత్తగా తెరగనముల్లనూ, రైల్వే రవాణా ఖర్చు ఎక్కువవుటవల్ల నూ, ఇంకా అనేక ఇతర కారణాలవల్ల నూ, వస్తువులధర అనవసరంగా హెచ్చిపోయినది. దానితోపాటు హెచ్చిపోయిన చలామణి విధానంవల్ల దిగుమతి సంస్థల అధికారము ప్రభుత్వమువారి చేతుల లో ఉండటమువల్ల దేశంలో ఇంతవరకు అనేక ప్రాంతములలో నిలువగలిగిన పరిశ్రమలకు అనవసరమైన బాధ ఏర్పడటము కద్దు.

ఇది ఇలా ఉండగా భారత ప్రభుత్వంలో పరిశ్రమలకు సంబంధించిన శాఖలు అనేకం ఉండటంవల్ల పరిస్థితి మరీ అయోమయమైనది. ప్లానింగు, డెవలప్‌మెంటు శాఖ యుద్ధానంతర విషయములకు మాత్రమే. సంబంధించినది పైనా నన్న శాఖ ఉన్న దంటే, మరి శాఖలు తయారు చేసే కంపెనీ వంటి వాటి నిర్మాణముకు అత్యంత పెడుతున్నది. కొన్ని సందర్భములలో నాటికి 95% పాళ్లు పెట్టుబడి గనుకును ఇంత కాలము అని లేకుండా ప్రభుత్వ కమ్యూనిటీలలో వ్యయపరచమంటున్నది. సప్లయిశాఖకు అనేక పరిశ్రమల తో సంబంధమున్నది గాని జాతీయ దృక్పథమనేది లేదు. ఇది పూర్తిగా బ్రిటీషువారి చేతులలో ఉండి, పూర్తిగా భారత పరిశ్రమలకు ప్రాతికూల్య భూయిష్ఠమైనదని చెప్పితే తప్పుకాదు. పరిశ్రమ సివిల్ సప్లయిశాఖ ఉన్నదంటే ఇపుడున్న పరిశ్రమలను ప్రోత్సహించుటా, తక్కువ ధరకు ప్రజలకు వస్తువులను సరఫరా చేయవలసిన బాధ్యతను నిర్వహించవలసి యున్నది. ఈ రెండు పరస్పర విరుద్ధమైనవై, సను స్వయముకు అతీతను. హైదరీరాయబార ఫలితములు అంత హానికరము కాక పోయినప్పటికీ, బ్రిటిషు పారిశ్రామికులు భారతదేశమును తమ వస్తువులలో సుంకం మొత్తి సిద్ధముగా నున్నారన్న విషయము ఛయుకొనరు. ప్లానింగు, డెవలప్‌మెంటు శాఖ దీనినుండి భారత పరిశ్రమలను రక్షించలేదు. దీనికితోడుగా ఇండియా చట్టములోని 111 మొదలు 121 సెక్షనులున్నాయి. ఇవి ఇపుడు భారతదేశములో ఏర్పడియున్న బ్రిటిషు పరిశ్రమలకును గాని, ముందు ఏర్పడనున్న వాటికిగాని, పోటీకసృష్టిలో చూసెక్యూవద్దని నిషేధిస్తున్నాయి. భారత పారిశ్రామికుల రాయబారము కూడా ఈ ధర్మాన్ని ఎక్కువచేస్తున్నది. రాజప్రతినిధి కార్యవర్గ సభ్యులు కూడా కొంతమంది బ్రిటను లో యున్నారు. కాబట్టి వీరందరూ కలిసి భారత పారిశ్రామిక భవిష్యత్తును బ్రిటనులో నిర్ణయింప నున్నారా అని అనిపించకమానదు. దీనివల్ల మన్యరకపు దేశీయ పరిశ్రమలనేకము నాశనమై వాటి స్థానే బ్రిటిషు, భారతీయ వ్యాపారస్తులు కలిసిన పెద్దరకపు పరిశ్రమలు సృష్టికరింపబడుతాయి. వీటిలో కొన్నిటిమీద బ్రిటిషువారికే పూర్తి అధికారము ఉండవచ్చు.

అయితే భారతీయులు కోరే సంస్థానిక విస్తరణ ఇదేమాత్రమూ కాదు. దీన్ని ఎంత శీఘ్రంగా అరికట్టితే అంత మంచిది. దీనిలో ఇమిడియున్న ప్రమాదమును ప్రస్తుతపు ప్రజలు గ్రహింపక పోవచ్చును. కాని దానిని గ్రహించిననాడు మాత్రం విచారించక తప్పదు.

ఈ సమస్య ఏదో రాజకీయ వ్యవహారము గా పరిగణింపబడి ప్రాణి మిగిల్లినాను.

[illegible] భారతీయులు గా భారత ప్రతినిధులు గా సమావేశ సంగ్రహములు గా అని అడిగెను. ఇప్పటి 1945లో న్యాయముగా ఇన్ని ఏళ్ల గా భారత పరిశ్రమల ఎందుకు ప్రోత్సహించక, తప్పిన అవకాశ మార్గ ముల వారికే ఎందుకిచ్చారు? భారత ఒక రాజకీయ ఆశక్తతను గమనించి ఇప్పుడే ఎందుకు ఈ పెద్దపరిశ్రమలను నిర్మించ నిలపెట్టవలెను! ఇప్పుడున్న భారత పారిశ్రామిక ప్రయత్నాలను కృశింపచేసి అంతరించడానికే నన్నే ఉద్దేశము తప్ప మరేమీ కారణము లేదు. మాకు గా గిరిశి ఉత్పత్తి మొదలు పెట్టి పనులకు దెబ్బతీయను, జేకప్లకు వారి వేళనులు, పరిగణిత కిరణాల వస్తువులా, యాంత్రికసామగ్రిని ఇపుడే బ్రిటనులో కొట్టించుకుంటూరు అడ్డగింపు ఏక కాలంగా ఎందుకు అనుద్దా చూసపలెను? ఇవన్నీంగా అనేక సందర్భాలలో నేటి ప్రభుత్వ విధానము భారతదేశ అభివృద్ధికి విరోధకంగా ఉన్నదని తెలుస్తుంది. కాబట్టి ఆర్థికంగా దేశానికి ఉపయుక్తమైన అనేక పనులు జరుగవలెనంటే ప్రభుత్వ నిర్మాణంలో పెద్ద మార్పు జరుగవలసిన అవసరము ఎంతో ఉన్నది.

ఇది ఇలా ఉండగా సర్ ఆర్దేషీర్ దలాల్ గారు పరిశ్రమలనుగురించి భారత ప్రభుత్వము అవలంబించ దలచిన విధానమును ప్రకటించిరి. ఇది శ్వేతజ భూయిష్ఠమై, సందర్భోచితముగా యున్నది. యుద్ధసమయములో డి ఫెన్సు చట్టము నిబంధనల ద్వారా విపరీతమైన కంట్రోలులను అమలుజరిపిన బాధ్యతా రహితమైన ప్రభుత్వము శాంతి సమయములోకూడ అదే అధికారమును చలాయించుటకు ప్రయత్నించుచున్నందుకు ఇది నిదర్శనము.

భారతశాసనసభ ఈ విస్తృమైన అధికారమును ఈ ప్రభుత్వమున కివ్వదు. అలా ఇచ్చినట్లయితే బ్రిటిషు ప్రభుత్వము చెప్పినట్లు నడిచి, అమెరికా తదితర వ్యాపారమునకేకాక భారతీయులు తలపెట్టిన పరిశ్రమలకుకూడ ప్రాతికూల్యముగాక, ప్రస్తుతము ఈ ప్రభుత్వము ప్రోత్సహించుచున్న భారత బ్రిటిషు పెట్టుబడిదారుల ప్రయత్నమునకు మార్గమును చక్కపరచగలదు. మూలధన నిర్ణయము, ఏదైనా పరిశ్రమ ఆరంభించడానికి లైసెన్సు ఇవ్వడం, అధికారము యొక్కడ స్థాపించవలసినది, పెట్టే అధికారము ఏ పరిశ్రమలు కేంద్రప్రభుత్వమునకు చెందినవనే నిర్ణయాధికారము, కొన్ని పరిశ్రమలను వశపరచుకొనే అధికారము, మొదలైనవి జాతీయ ప్రభుత్వమునకు తప్ప మరొకరికుండకూడదు. ప్రభుత్వమును పెద్ద మొత్తములు పరిశ్రమలకు వినియోగించమని సూచన యున్నది. అయితే యుద్ధానంతరసాకు పెట్టుకొని ఇదివరకు ఈ విషయములలో ఏమిచేశారు అన్నది తెలిసే వరకు ఈ సూచన అనుమానమునకు కారణమవును ప్రభుత్వము డినిడెండ్లను హామీ చేయనున్నది సందేహాస్పదమైన సంగతి. ప్రభుత్వము సొంతదారులుగా ఉండి నిర్వహణమునుమరొకరికి వప్పగించవచ్చుననేదిశక్తి లై జరుఫ్యాక్టరీ సందర్భములో వచ్చినది. రు. 10/-కోట్లు ప్రభుత్వమైకమిచ్చి ఇంపీరియల్ కెమికల్ ఇండస్ట్రీస్‌వారిని నిర్వహించకోరదలచిరి. కాని శాసనసభ తీవ్ర ప్రాతికూల్యతవలన ఆప్రయత్నమును విరమించుకొనిరి. "ప్రాల్సు" "కార్టెల్సు" "మనాపలీల" భయముండదని నిష్కర్షగా లేదు.

భారతదేశము, శీఘ్రముగా పారిశ్రామిక పంథా అనుసరించవలెనను తొందరకను పడుతున్న దేశాని, ఇపుడున్న భారత పరిశ్రమలకు రక్షణ ఇవ్వబడునని తెలియజేయలేదు. దానికి తగిన ఏర్పాటుచేయలేదు. గతయుద్ధానంతర అనుభవం [illegible] ఆరిపోగానే అనేకపరిశ్రమలు కూలిపోయినవి.

భారతీయుల నిర్వహణములోయుండి, పరిశ్రమలు అభివృద్ధిచెందవలయునని భారతీయులకోరిక. వస్తువులు భారతదేశంలో తయారవుతున్నాయనేది ఏమాత్రం తృప్తి పరుపజాలదు. బ్రిటిషు వర్తక ప్రముఖులు ఈ దేశపు మార్కెట్లను పట్టుకొనుటకు చేయుచున్న ప్రయత్నములను చూచిభయపడవలసియున్నది. కాని ఈ ప్రభుత్వము దానిని ఆహ్వానించుచున్నట్లుకూడ ఉన్నది. అది భారతపరిశ్రమ అభివృద్ధి అని వర్ణించుటకు కూడ సాహసిస్తున్నది. దేశములో ఈ అనుమానముండబట్టే బ్రిటనుకు పంపదలచిన భారతవర్తక రాయబారమును విరమింపవలసినదని శాసనసభలో సూచించాను.

సర్ ఆర్దేషిదలాల్ గారు ఒక వివరణ చేశారు. అయినప్పటికీకూడా ప్రశ్నప్రశ్నగానేఉన్నది. ప్రస్తుతపరిశ్రమలకేదీ చెడకిపోతే వాటిగతేమిటి? నష్టముకు అప్లికేషనులు కొమ్మర్సుశాఖకు పెట్టవలసినదని చెప్పిరి. కాని అనిశ్చమైన అప్లికేషనులను సర్వముగా విచారించడానికి ఏర్పాటులులేవు. ఇన్నాళ్లుగా తెలియజేస్తామంటూ ఉన్న

మహాబలేశ్వర్‌లో మహాత్ముడు

సంయుక్త రాజ్యాల సభలో చిన్నరాజ్యాల ప్రతిపత్తి

జాన్ ఫ్రాంక్లిన్ డే

శాన్‌ఫ్రాన్సిస్కో, మే 2: సంయుక్త రాజ్యములు నిన్న టి సమావేశములో అత్యంత ప్రధానమైన నిర్ణయం శాంతి రక్షణసంస్థ నిర్మాణ కార్యక్రమంలో చిన్నరాజ్యాల బాధ్యతా ధూమికలకు సంబంధించినది. నాలుగు కమిషనుల అధ్యక్షస్థానములూ, ఆ కమిషనులక్రింద పనిచేయు 12 ఉపసంఘములలో 10 ఉపసంఘముల అధ్యక్షతా చిన్నరాజ్యాల ప్రతినిధులకు ప్రత్యేకించుట చాలా ప్రధానమైన విషయం. ఇంతకంటేకూడ గమనార్హమైన విషయ మరొకటి వుంది. కమిషన్లు, కమిటీలలో ఏ కీలకస్థానములోనూ బ్రిటన్, అమెరికా ప్రతినిధులు లేరు. నాలుగు కమిషన్లకూ సిఫార్సుచేయు ఉపసంఘములలో ఫ్రాన్, రష్యా, చైనా దేశములకూ అంత ప్రధానమైన ప్రాతినిధ్యము లేదు. సమావేశకార్యక్రమ నిర్వహణభారములో అతి చిన్న దేశములకూ అత్యంత ప్రధానమైనస్థానం ఇవ్వబడినది.

కొన్ని ప్రధానరాజ్యములకూ - ఉదాహరణకు ఆస్ట్రేలియా, బ్రెజిల్, కనడా, చకస్లవేకియా, మెక్సికో, యుగస్లావియా- ఈ కమిషన్‌ల కమిటీలకెలకు స్థానములు ఇవ్వబడలేదు. సమావేశములో పాల్గొంటూ ఉన్న 49 మిత్రరాజ్యములలోనూ 38 దేశముల ప్రతినిధులు శాంతిరక్షణకై బలిష్ఠమైన, శాశ్వతమైన సంస్థను ఏర్పాటుచేయు పనిలో ప్రముఖపాత్రను వహించుచున్నారు.

చిన్నరాజ్యాలకు పెద్దపని

పెద్దరాజ్యాలు కేవలము సౌజన్యంగా చిన్నరాజ్యప్రతినిధులకు ఈపనిని వప్పగించినారని తలంపరాదు. మంగళవారం నాడు సమావేశమునకు సంబంధించిన అత్యంత ప్రధానమైన పనిని నిర్వహించుటకు చిన్నరాజ్యాలకు అధికారము నిస్తూ చేసిన ప్రకటనవల్ల అగ్రరాజ్యాల బుజువర్తనము వెల్లడి అయినది. కేవలం మనుష్యుల సామర్థ్యమును బట్టికాక దేశముల అర్హతలను బట్టే ఈనిర్ణయములుజరిగినవి. ఆయా స్థానాలకు ఎవరిని నిర్ణయించుచుమనేది ఆయా దేశముల ప్రతినిధివర్గములకే వదలివేయబడినది. భూత కాలములో జరిగిన అంతర్జాతీయ సమావేశములందు బహు

తమ ఆర్థిక విధానమును ప్రభుత్వ మంతవరకు వెల్లడిచేయలేదు. తాత్కాలికమైనదిగాని, శాశ్వతమైనదిగాని టారిఫ్‌బోర్డు ఏదీ లేదు. లైసెన్సుబోర్డు నిర్మాణము కాలేదు. అంతేకాక దానివిధానముగాని అధికారముగాని నిర్వచింపబడలేదు. బ్రిటిషు, భారత పెద్దవర్తకులు కలిసి ఏర్పరచబోయే కార్పొరేషనుల (పెద్ద పరిశ్రమలు) గడువు అలాగే ఉన్నది. ఇవే కనక పెద్ద ఎత్తున ఈదేశములో వ్యాపార నిర్మాణము సాగించే పక్షములో సామాన్య దేశీయ వర్తకము ఫ్యాక్టరీలు పంచుకోవలసినదే. వీరు అపుడే కష్టములను ఎదుర్కొనుచున్నారు. తమ సొమ్మైనట్లు గా తమ వ్యాపారమును విస్తరించుకొనవలెనేగా దాని కవసరమైన యంత్రసామగ్రిని, జాగ్ర పొందుటానికి ఆటంకములు ఏర్పడుచున్నవి. ముడి, పూర్తి పదార్థములను సేకరించుకొనుటకు రవాణాసౌకర్యములు లేకపోవుచున్నవి. యుద్ధపరిస్థితులకాలంగావచ్చిన కంట్రోలు వల్ల బంహీనత చెందిన భారతపరిశ్రమలు, విదేశపోటీకి, (భారతీయవర్తకులు కలిసిన దైనా సరే) తాళుకోవలసిన పరిస్థితి ఏర్పడిన, గత యుద్ధానంతరము జరిగినట్లు (భారతపరిశ్రమలు) కొన్ని అకుంటిపోవలసినదే. ప్రభుత్వము బ్రహ్మాండమునే దెబ్బతీయనట్లు నట్టిమాటలు చెప్పతేమేనా? లేక నిజంగా ఇపుడున్న మధ్యరకపు భారత పరిశ్రమలకు సమయంలో రక్షణ లభించునా లేక గత యుద్ధానంతరము జరిగిన విషాద నాటకము తిరిగి జరుగునా; సర్ ఆర్దేషిర్ దలాల్ గారు ఏమి చెప్పినప్పటికీ ఈప్రశ్న ప్రశ్నగానే యున్నది.

(కాపీరైటు నేషనల్ ప్రెస్ సిండికేటు)

లోకశాంతి ప్రతిష్ఠ

పూర్వయత్నాలు: ఇప్పటి కృషి

లోకంలో శాంతిస్థాపనకోసం చాలాకాలం నుండీ ప్రయత్నాలు జరుగుతున్నవి. లోకసంగ్రహం చెయ్యాలని, ప్రపంచం అంతా ఒకటే కుటుంబం అని భారతీయులు లోగడనే చెప్పారు. అంతర్జాతీయ శాంతిసంస్థాపన అవసరం అనే భావంలేదా వ్యవస్థచెయ్యాలనే ప్రయత్నం ఇప్పుడు కొత్తగా కలిగినదికాదు. పాశ్చాత్యదేశాల్లోనే చూచినా మూడునాలుగు శతాబ్దాలనుండీ ఈ భావవికాసం కనిపిస్తూవస్తుంది. 1623 లో ఆమెరికా క్రూస్ అనే ఆయన న్యూవైరియాస్ అనే పుస్తకం ప్రచురించాడు. వివిధలోక జాతులమధ్య ఉన్న భేదవిభేదాలన్నిటిని పరిష్కరించడానికి శాశ్వతమైన సంస్థ అవసరం అవసరం అని అతడు సూచించాడు. ఇప్పుడు ఈ ఏప్రిల్ 25 నుండీ శాన్‌ఫ్రాన్సిస్కోలో లోకశాంతి వ్యవస్థకోసం జరుగుతూన్న మహాసభకు మూలం అతడి సూచనేనని ఈ విషయమై ఆలోచించి చెప్పింది మొదట ఆయనేనని అంటున్నారు. తరువాత 1634 లోఒకటి 1639 లో ఒకటి 1700 లో నూ, 1795 లోనూ, వ్యాసాలూ గ్రంథాలూ ఈ విషయమై ప్రచురించబడినవి. ఇవి వ్రాసిన కాంట్ మొదలయినవారి వలుకుబడిగా పనిచేసింది. కాంట్ తరువాత 20 ఏళ్ళకు వియన్నా కాంగ్రెసు జరిగింది, యూరప్‌రాజ్యాలన్నిటికీ ఆ మహాసభలో ప్రాతినిధ్యం ఉంది. అంతర్జాతీయ అను శాసనానికి అది ప్రారంభం అనవచ్చు 19 వ శతాబ్దం అంతటా అంతర్జాతీయ సహకారోద్యమాలు తలచూపినవి. ఉదాహరణ 1869 లో మొదటి హేగ్‌సభ జరిగింది. ఈ శాంతి కృషి వెరవేరలేదని సాధారణంగా అనుకుంటూ ఉంటారు. కాని ఈ ప్రయత్నాలన్నీ కేవలం వృధాపోలేదు. కొంతవరకైనా శాంతినిలపగలిగినవి. తరువాత గన్యమనిపించేలాగు కొన్నిసూత్రాలు ఏర్పరచాయి. కొన్ని అంతర్జాతీయ సంఘాలు ప్రశస్తంగా పనిచేసినవి. ఐతే ఆదేసమయంలో యూరపులో జాతీయత ముమ్మరంగా ప్రవేవిస్తూవచ్చింది. 1914-18 లో ప్రపంచయుద్ధం తప్పలేదు. అందువల్ల ప్రయత్నాలు విఫలం అంటారు. ఆలెప్పన 1918 నంచీ ఏర్పడ్డ లీగ్ అఫ్ నేషన్సు వల్లకూడా ఏమీ జరగలేదని అనవచ్చు. ఏందువల్లనంటే—ఇప్పటియుద్ధమూ తప్పకపోయింది. చరిత్రలో లీగు అంతటిపెద్ద అంతర్జాతీయసమస్థ ఆదివరకులేదు. ఇప్పటి శాన్‌ఫ్రాన్‌సిస్కో సభకూడా అదేవిధంగా అపార్థం. దాని పూర్వప్రయత్నాలన్నీ విఫలంకాగా ఈ సంయుక్తజాతుల లోకసంస్థ నూర్ధకమౌతుందేమో చెప్పలేము గాని, డంబర్టన్ ఓక్సు ప్రణాళికచూస్తే ఈ విషయం బాగాలో చించినట్లు కనిపిస్తుంది. పూర్వప్రయత్నాలన్నీ ఉద్ధతరాజ్యాలు చెప్పు చేతల్లో నడచినవి పూర్వులకన్నా బాగా తలపెట్టినామని డంబర్టన్ ప్రణేతలు భావిస్తున్నారు. ఈ పాలిస్సీలోకభద్రతా సంస్థ అమెరికా, రష్యా, బ్రిటన్, చైనా ప్రాంప్‌రాజ్యాలవశమై ఉంటుంది. చిన్నరాజ్యాల అధికారం సంకుచితంగా ఉంటుంది, లీగులో ఏకగ్రీవపు ఓటు కార్యావరణకు ప్రతిబంధకం అనుకొనేవారు ఇప్పటి పద్ధతిలో ఈ ప్రతిబంధకాన్ని గిసివేశారు. శాంతి రక్షణకోసం సంయుక్తజాతులవారు ఈ పద్ధతి ప్రకారం సేనలను లోకభద్రతాసంస్థ పరంచేసి అవసరం ఐన సహాయం చేస్తారు. విమానదళాలనున్ను సమకూర్చుతారు. ఈ ఆయుధసామగ్రి లీగుకు ఏన్నడూ లేకపోయింది దురాక్రమణ యుద్ధం జరిగిన సందర్భాల్లో వ్యవహరించడమే కాక. శాంతికి భంగంకలిగినప్పుడు గాని. బెదరింపుఐవచ్చినప్పుడూ కానీ ఈ సంస్థకలగజేసుకుని సరిదిద్దుతుంది.

శాన్‌ఫ్రాన్సిస్కో ముచ్చట్లు

నాకాశాఖలలో పనిచేస్తున్న 75 మంది బస్సులతోనే అమెరికను స్త్రీలు చదువుకొనే 100 మంది పిల్లలు సం. జాతుల మహాసభలో అవసరమైన పనులు చేస్తున్నారు. సమావేశస్థలానికీ, విడిదిచేసే హోటళ్లకూ మధ్య సభాప్రతినిధులను ఈ 75 మంది స్త్రీలూ బస్సులలో చేరవేస్తుంటారు. 38 మంది పట్టే భారీ బస్సులను సమ్మర్దంగా ఉండే వీధుల్లో వీరు ఎంత అవలీలగా నడిపేస్తున్నారు!

అనేక పాఠశాలలనుంచి వచ్చిన ఆడపిల్లలూ మగపిల్లలూ సభాసమయంలో కాగితాలూ అందివ్వడానికి పని వినడానికి నిలబడి వ్యవహరిస్తూంటారు.

అమెరికన్‌నర్సు అసోసియేషన్ అధ్యక్షురాలు కాథరిన్ క్రిన్సప్పర్ అమెరికా నర్సుల ప్రతినిధిగా శాన్‌ఫ్రాన్సిస్కో సమావేశం పరిశీలిస్తూఉంది. యుద్ధంవల్ల మనుష్యులను ఏమి వాటిల్లుతూన్నది. కళ్లారాచూచి స్వస్థతకోసం ఉపచారికలు సేవ చేస్తున్నారు. కనక వాళ్లకన్న శాంతిప్రియులు ఉండరు అని ఈమె చెప్పింది. ఏదన్నా రోగంవస్తే, దానిలక్షణనిదానం చేసి, ఔషధం చెప్తారు. ఇపుడీమహాసభ జాతులకుపట్టిన జాడ్యాన్ని కనిపెట్టాలి, చికిత్స చెయ్యాలి అని ఈమె అన్నది.

శాన్‌ఫ్రాన్సిస్కో సభా వ్యవహారాలు అక్కడ పనిచేస్తున్న ఆ పిల్లలు మగపిల్లలకు ఆకళింపు అయినంత విశేషంగా ఆ ప్రాయపు వారి కెవరికీ అమెరికాలో అవగాహన కావు. సభాస్థలంనించి సరాసరి ప్రసారం చేసిన రేడియో వృత్తాంతం పాఠశాలల్లో వినిపిస్తుంది. నిత్య విద్యాభ్యాసంలో ఇది కూడా ఒక అంశంగా ప్రకృతం చేర్చారు.

ఫ్రిస్కోలో భారతీయుల సమావేశాలు

మాస్కో రేడియో ప్రకటన

లండన్, మే 4: "ఇజ్వెస్టియా" విశేషి శాన్‌ఫ్రాన్సిస్కో నుంచి పంపిన వార్తను మాస్కో రేడియో ఈ విధంగా బ్రాడ్‌కాస్టు చేసింది.

"శాన్‌ఫ్రాన్సిస్కో నగరంలో జరుగుతున్న జాతీయ సమావేశాలకు చాలామంది ఉత్సాహవంతులై హాజరవుతున్నారు.

భారతస్వాతంత్ర్య సాధనపై పనిచేస్తున్న నేషనల్‌కమిటీ యాజమాన్యం క్రింద ఈ సమావేశాలు జరుగుతున్నవి. శాన్‌ఫ్రాన్సిస్కో సభకు వచ్చిన భారత ప్రతినిధులు ప్రజాప్రతినిధులు కారని ఈ సమావేశాలలో ఉద్ఘోషిస్తున్నారు. "భారత స్వాతంత్ర్యం" అనే పేరుతో ఈ సమావేశాలు జరుపుతున్నారు. రకరకాలకన్నా లకూ చెందినవారు వీటి హాజరై ఉపన్యాసాలను ఇస్తున్నారు. భారత స్వాతంత్ర్యసమస్య పరిష్కారించాలని ఉద్ఘోషిస్తున్నారు."

ప్రథమమహాసంగ్రామం

(గ్లోబ్ ఏజన్సీ)

లండన్, మే 2: హిట్లరు నేల కొరిగాడు బెర్లిన్‌కై పోరు ఆఖరి ఘడియల్లో పడింది. సంధికై హిమ్లర్ చుట్టిచుట్టి తిరుగుతున్నారు. జర్మనీ రెండవ మహాసంగ్రామ అంత్య దినములు అతివేగకమైనవి. ఈ సమయమున 1918 లో ఏమి జరిగిందీ ఒక్కసారి జ్ఞాపకం చేసుకోవాలి.

నవంబరు 3. కీల్‌లో జర్మను సైనికులు తిరుగబడ్డారు. మర్నాడు ఆస్ట్రియాతో ఆయుధ విరమణం జరిగింది. 7 వ తేదీన జర్మను ఆయుధ విరమణసంఘం మిత్రపక్షాల చేరవచ్చింది. 8 వ కొంపెన్యే అడవిలో ఒక రైలు పెట్టెలో మార్షల్ ఫోష్ జర్మను రాయబారులు కలుసుకున్నారు. ఫోష్ షరతులను ఆస్ట్రియాకు వారొక ప్రత్యాహారం పంపిస్తారు. 9 న జర్మనీలో పూర్తిగా అరాచకం, కెయిజర్ పదత్యాగం. హాలండుకు పలాయనం. 10 వ స్పార్టక్ తిరుగుబాటు యుద్ధ విరమణ. 11 న స్వా 2 గం నుంచి [illegible] గం. వరకూ ఫోష్‌తో జర్మనుల సంప్రదింపులు. సంధిపత్రం సంతకం. 11 న అస్త్రసన్యాసం జరిగింది.

ప్రాగ్‌లో యుద్ధ విరమణం

లండన్, మే 6: ప్రాగ్‌లో యుద్ధము విరమించవలసినదని ప్రాగ్ రేడియో ఉత్తరువు చేసినది. "[illegible] ప్రభుత్వమునకు [illegible] ప్రాగ్ రేడియో ప్రకటించింది.

నోటీసు

ఏలూరు మునిసిపాలిటీ

ఏలూరు మునిసిపాలిటీలో మునిసి[illegible] సర్ [illegible] పురాతన్యాయములు [illegible] లను [illegible] అయిన పురాతన్యాయముల రు. [illegible] గం. 27-2/2 45 [illegible] రు. 15/-ల జీతముతో, 15-5-45 లోగా దరఖాస్తులు కోరబడుచున్నవి. రు 2/-లు చెల్లించి అచ్చు దరఖాస్తుఫారములు పొందవచ్చును.

మునిసిపల్ ఆఫీసు, ఏలూరు, 28-4-1945. | ఎస్. [illegible], కమీషనరు.

ధాన్యం యంత్రము



ప్రతిదినము ధాన్యం బ 16లు 8గంటలలో ఇద్దరు మనుష్యులు ముడి బియ్యంగా తయారు చేయవచ్చును. కావలసినవారు రు 100 లు అడ్వాన్సు పంపిన 15 రోజుల్లో తయారుచేసి ఇవ్వబడును.

రాళ్లబరిదు చేరి రు. 250 రాళ్లలేకుండా రు. 200.

శ్రీ కృష్ణాశ్రమము, విజయ ఇండస్ట్రియల్ స్కూలు, గుంటూరు.

ఇంపీరియల్ కెమికల్ ఇండస్ట్రీస్ (ఇండియా) లిమిటెడ్.

వారు తమ ముఖ్యమైన సరుకులకు మద్రాసు రైలుప్యాసుకు ధరలు అప్పుడప్పుడు ప్రకటించుచుందురు.

లోకువ్యాపారస్థులు, అధికలాభములు పొందకుండ చిల్లర కొనుగోలుదారుల రక్షణకై యీధరలు ప్రకటింపబడుచున్నవి. కాని సరుకులు విరివిగా దొరుకునని కాదు.

దిగువ తెలిపిన ధరలన్నియు 112 పౌనులకు నిర్ణయింపబడినవి. ఇవి ఖాయముకావు. లోకవర్తకులకు కొనుగోలుదారులకు ఇదివరకే సరాసరి సరుకులు ఇవ్వబడుచున్నవి. గాన సరుకులకు వ్రాసినను గమనింపబడవు.

చాకలి సోడా (అర్ధచంద్రమార్కు) 20 పౌనుల బస్తా	రు. 17	6	0	
మగాడి సోడా ,,	...	8	1	0	
తిక్త సోడా ,,	...	14	4	0	
పెలిగారం ...	...	41	9	0	
మైలతుత్థం (బ్రిటిష్) ...	...	45	14	0	
నవాసాగరం (పౌడరు) No. I. F. W.	...	26	2	0	
నవాసాగరం (ఖడ్డీలు) ...	...	45	13	0	
నవాసాగరం (బిళ్లలు) ...	...	47	10	0	
రొట్టెలుభారం (పౌడరు) ...	...	38	6	0	
రొట్టెభారం (గడ్డ) ...	...	42	7	0	
కాస్టిక్‌సోడా (గడ్డ) (సి) ...	...	18	13	0	
కాస్టిక్ సోడా (ఫ్లేక్) (సి)...	...	21	9	0	
సోడియం నైట్రైట్ (సి)...	...	26	12	0	
బ్లీచింగ్ పౌడరు (సి)...	...	12	12	0	
లిక్విడ్ క్లోరిన్ (సి)...	...	0	9	6	పౌనుకు
హైడ్రోసల్ఫైట్ అఫ్ సోడా (సి)	...	88	6	0	
సోడియం సల్ఫైడ్ U. K.	...	19	9	0	
ఎని హైడ్రస్ అమ్మోనియా ...	...	1	7	6	పౌనుకు
బోరిక్ యాసిడ్ 1 పౌను పొట్లములు	...	81	12	0	
బోరిక్ యాసిడ్ 112 పౌనుల పీపా	...	64	14	0	

(సి) అను గుర్తుపెట్టిన సరుకులు గవర్నమెంటువారిచే కంట్రోలుచేయబడినవి.

బ్రచర్ టర్నర్‌వారి హైడ్రోసల్ఫైట్ అఫ్ సోడా, ఫార్మసల్‌కు యిండియాలో యింపీరియల్ కెమికల్ యిండస్ట్రీస్ (ఇండియా) లిమిటెడ్‌వారు సోల్ సెల్లింగు యేజంట్లు అయియున్నారు.

జె. డబ్ల్యు. డిపోవారి గ్రైప్ టానిక్.

పసిపిల్లల వైద్యమున ప్రత్యేక నిపుణులు డాక్టరు ఐ. యస్. యర్ (ఆర్. ఐ. యం. పి) గారిచే తయారైనది.

కాకినాడలోమన దేశపు మూలికలతో బిడ్డపుట్టిననాటి నుండీ నుపయోగించిన ఏవ్యాధు లున్నను నివారించి ఆరోగ్యమును, బలమును సదా కాపాడును, వేనవేలు సీసాలు మందుల షాపులలోనే గాక అన్నిఅంగళ్లలోనూ అమ్ముచున్నారు.

ఏజెంట్లు: వి. యస్. నారాయణ సన్సు, హెడ్డాఫీసు, కాకినాడ.
సబ్ ఏజెంట్లు: దక్షిణ దేశానికి
కేశవరాం & కో. 336. తంబుచెట్టి స్ట్రీటు, మెడ్రాసు.

మీ అదృష్టంలో ఏమి వ్రాసివున్నది?

మీరు వక్క సంవత్సరములోగా ఘటిల్లే శుభాశుభ సమాచారాలను అవి రానున్న సమయమునకంటే ముందే తెలుసుకోవలెనంటే నేడే వక కార్డుమీద మీయొక్క అడ్రసు, ఏదోవక పువ్వుయొక్క పేరూ వ్రాసి పంపండి. అంతే, ఇక మేము జ్యోతిష విద్యాగణితానుసారం మీకు రానున్న పన్నెండు నెలలలో గలిగే లాభ నష్టాలు, ఏ వ్యాపారంలో లాభమవుతుంది? రూపాయలు ఎట్లా దొరుకుతవి, దిన వృత్తి ఎప్పుడుదొరుకుతుంది, నౌకరిలోఅభివృద్ధి, పతిపతులసౌఖ్యమూ, ఆరోగ్యం, వ్యాధి, దూరప్రయాణం, వ్యాజ్యం లేక పరీక్షలలో సాఫల్యమూ, పెండ్లిగిండ్లి, భూమి లేక ఆస్తి వలని సుఖము, ఎవరితోనైనా గ్రాత్తస్నేహము, లేక లాభము, వ్యాపారం, లాటరీ లేక ఏ అజ్ఞాతవశంగానైనా ధనప్రాప్తి మొదలైన విషయాలను మీకార్డు చేరినతేదీ లగాయతూ వక సంవత్సరంలోపల ఘటిల్లేవాటిని వివరంగా అనగా మాసక్రమముగా వర్షఫలమును వ్రాసి కేవలం ఒక్కరూపాయి పావలాకు వి. పి. ద్వారా పంపుతాము. పోస్టుఖర్చు వేరు. దురదృష్టాన్ని అదృష్టంగా మార్చుకోడానికి ఉపాయం కూడా వ్రాసి పంపుతాము. అందువల్ల వచ్చే కష్టాలను తప్పించుకోవచ్చును. ఒక్కసారి పరీక్షించుటవలననే తెలుస్తుంది మేము జ్యోతిషవిద్యలో ఎంతగట్టివాళ్లమైందీనీ! ఇది తప్పని రుజువుచేస్తే ఇచ్చిన కిమ్మతు డబ్బు వాపసుచేస్తాం. 4 (2-30)

SAT NARAIN JOTISH ASHRAM, (A. P .M.) Jullunder City.

వజ్రములు
సూరజ్‌మల్స్
313, ఎస్ప్లనేడ్ * మద్రాస్.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty Street, G.T. Madras